


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి



## ప్రభుత్వ పథకాల అమలులో
# ఆశించిన ప్రగతి సాధించాలి

**- నకిలీ విత్తనాల పై ఉక్కుపాదం - ధాన్యం సేకరణలో భేష్**

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగిరం చేయాలి - సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ**



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లాలలో వ్యవసాయ కార్యచరణ, వడ్ల కొనుగోలు, అంటువ్యాధులు, భూభారత్ రెవెన్యూ సదస్సులు, ఇందిరమ్మ ఇండ్లు, రాజు యువ వికాసం పథకాల అమలుపై ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు,సంబంధిత శాఖల అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయా జిల్లాల శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, జి మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబే దుల్లా కొత్వాల్, కలెక్టర్లు విజయేందిర బోయి, సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందేలా చేయడం అధికారుల బాధ్యత అన్నారు. తాజాగా ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం ప్రకారం పైలెట్ మండలం లలో వచ్చిన దరఖాస్తులు భూ భారతి పోర్టల్ ద్వారా పరిష్కారం చేయాలన్నారు. మహబూబ్ నగర్,నారాయణ పేట జిల్లాల్లో వానాకాలం సీజన్ కు పంటల సాగు ప్రణాళిక,విత్తనాలు ,ఎరువుల లభ్యత పై ఆయన సమీక్షించారు. జిల్లా కలెక్టర్ లు,పౌర సరఫరా శాఖ అధికారులు జిల్లాలో విత్తనాలు,ఎరువులు లభ్యత, పంట నష్టం జరిగిన వివరాలు,నష్ట పరిహారం వచ్చిన వివరాలను మంత్రులకు వివరించారు. అప్పట్లో ఇండ్ల స్థలాలు మనమే ఇచ్చామని, ఇప్పుడు కూడా మనమే ఇస్తున్నామని మంత్రి రాజనర్సింహ స్పష్టం చేశారు. అయితే మంజూరైన ఇండ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారమే ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని, ఎక్కువ విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకుంటే యజమాని బాధ్యతే అన్నారు. బేస్ మెంట్ , లెంటల్ లెవెల్ లలో ఎన్ని ఇండ్లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అయితే జిల్లా శాసన సభ్యుల కోరినట్లు గ్రామ సభల్లో ప్రకటించిన అర్హుల జాబితా ప్రకారం ఇండ్లు మంజూరు చేసే విషయమై ముఖ్యమంత్రి




రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని ఆయన చెప్పారు. జిల్లాలో దేవాదాయ, వక్ఫ్, శిఖం, అసైన్డ్ భూములు ఎన్ని ఉన్నాయన్నే వివరాలను కలెక్టర్లు అందుబాటులో ఉంచాలని మంత్రి తెలిపారు. అలాగే రాజీవ్ యువ వికాసం గురించి రెండు రోజుల్లో జరిగే క్యాబినెట్ మీటింగ్ లో చర్చించడం జరుగుతుందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,గతేడాది వ్యాధుల నియంత్రణకు తీసుకున్న చర్యలు, ప్రస్తుతం తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త ల పై ముందస్తు కార్యాచరణ ను సిద్ధం చేయాలని మంత్రి వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. గతేడాది మహబూబ్ నగర్ జిల్లాలో డెంగ్యూ కేసులు అధికంగా నమోదు అయ్యాయని, ఈ సారి అలా జరగకుండా ముందస్తుగానే వార్డుల వారీగా దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తామని కలెక్టర్ విజయేందిర బోయి మంత్రికి తెలిపారు.

మిగతా 2లో

## భవిష్యత్తు. అభివృద్ధినీ దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు
# రోడ్ల విస్తరణకు సహకరించాలి

**- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**- వ్యాపార సముదాయాల యజమానులతో ప్రత్యేక సమావేశం**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణ భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రోడ్డు విస్తరణకు సహకరించాలని స్థానిక శాసన సభ్యులు తూడి మెఘా రెడ్డి కోరారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వ్యాపార సంస్థల యజమానులతో శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి నిర్వహించిన సమావేశానికి శాసన సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ వనపర్తి పట్టణం నుంచి పెబ్బేరు రహదారి, పానగల్ రహదారి విస్తరణకు సంబంధించి వ్యాపారస్తులను ఇళ్ల యజమానులను ఇబ్బంది పెట్టి రోడ్డు విస్తరణ చేపట్టదలుచుకోలేదని, రోడ్డు విస్తరణను యజమానులను ఒప్పించి తగిన నష్ట పరిహారం ఇచ్చి విస్తరణ మాత్రం తప్పకుండా జరుగుతుందన్నారు. పానగల్ రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ కేటాయించడం లేదా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం వంటి సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి వనపర్తి – పెబ్బేరు రోడ్డు విస్తరణ అనేది భావి తరాలకు, వనపర్తి గౌరవాన్ని కాపాడటానికి చాలా ముఖ్యమని అందువల్ల వ్యాపారస్తులు రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరారు. వనపర్తికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, ఎక్కడ లేనివిధంగా సైఫాన్ డ్యామ్, చారిత్రాత్మక పాలిటెక్నిక్ కళాశాల ఇక్కడే ఉన్నాయన్నారు. రోడ్డు ఎన్ని ఫీట్లలో ఉండాలి అనేది ఇప్పటికే టౌన్ ప్లానింగ్ ద్వారా రూపొందించిన ప్రణాళికకు అనుగుణంగా ఒకటి రెండు రోజుల్లో జిల్లా కలెక్టర్ తో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు ఒకే ప్లాట్ ఫాం పద్ధతిలో వంకరలు లేకుండా అలన్మెంట్ ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ గత పదేళ్లలో వనపర్తి పట్టణ జనాభా రెండింతలు అయ్యాయని, రాబోయే రోజుల్లో నాలుగింతలు కావచ్చన్నారు. జనాభాకు భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా రోడ్లు ఉండాలని అన్నారు. పట్టణాల్లో కనీసం వంద ఫీట్ల రోడ్డు ఉండాలని, అప్పుడే పట్టణం అభివృద్ధి చెంది వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రతి పట్టణానికి ఒక మాస్టర్ ప్లాన్ ఉంటుందని, వనపర్తి పట్టణానికి 2000 సంవత్సరంలోనే ప్లాన్ తయారు చేసి 100 ఫీట్ల రోడ్డు ప్రతిపాదించడం జరిగిందన్నారు. రోడ్డు విస్తరణ ప్రజలకు చాలా అవసరమని, విస్తరణ వల్ల ఎక్కువ లాభం రోడ్డు పక్కన ఉన్న వ్యాపారస్తులకు కలుగుతుందన్నారు. కొంత స్థలం కోల్పోతున్న వారికి టి.డి.ఆర్ ఇవ్వడం, పూర్తిగా స్థలం కోల్పోయే వారికి నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వారికి ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం టి.డి.ఆర్ తీసుకోవడం చాలా లాభదాయకమని వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తులో డెవలపర్స్ కు అమ్ముకొని నాలుగింతల లాభం పొందవచ్చు అన్నారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న యజమానులు

మిగతా 2లో

# జూరాల ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవళ్ళు

## - వరద నీటితో కళకళలాడుతున్న జూరాల ప్రాజెక్టు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ కురుస్తున్న వర్షాలతో మహారాష్ట్ర కర్ణాటకలో వారం రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహము వస్తుంది. దీనితో ఈ సీజన్ లో 18 సంవత్సరాల తర్వాత తొలిసారి జూరాల ప్రాజెక్టు గేట్లు ఎత్తారు. శుక్రవారం సాయంత్రం జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిలువ సామర్థ్యం 9.657 కాగా ప్రస్తుతం 7.627 టిఎంసిల నీటి నిల్వ ఉంది. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి 1500 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఆవిరి రూపంలో 44 క్యూసెక్కుల నీరు. కుడి కాల్వ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని, గురువారం అర్ధరాత్రి నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించారు విద్యుత్ ఉత్పత్తి కోసం 16,975 వదులుతున్నారు.స్పిల్ వే 5 గేట్ల ద్వారా 20,155 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. మొత్తం 38,824 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుచున్నారు.



## రోడ్ల విస్తరణకు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

వారి వాదనలు, అభ్యర్థనలు తెలిపారు. ముందుగా రోడ్డు మధ్యభాగం ఎక్కడి నుంచి కొలతలు చేస్తారో నిర్ణయించాలని అదేవిధంగా రోడ్డు విస్తరణ వంద ఫీట్లు కాకుండా 70 నుంచి 80 ఫీట్ల కు కుదించాలని కోరారు. వ్యాపారస్తుల తరపున అడ్వకేట్ నిరంజన్ పాషా తమ వాదనలు వినిపించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులల్లోనే నాణ్యమైన విద్య : విద్యార్థుల నమోదు ప్రచార జాత



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మన ఊరు పిల్లలను మన ఊరి ప్రభుత్వ పాఠశాలలోనే చేరుద్దాం టీఎస్ యుటిఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ వెంకటేష్ జిల్లా నాయకులు జయంతి పిలుపు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు ప్రచార యాత్ర-బడిబాట కార్యక్రమం శుక్రవారం జీపు యాత్ర చిన్న చింతకుంట మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ పాటలు ఉపన్యాసాలతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లాప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేష్ జిల్లా నాయకులు జయంతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అన్ని అర్హతలు కలిగి ఉన్నారని వారు తెలిపారు ఉపాధ్యాయులు అనుభవంతో బోధిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియం కూడా ప్రవేశపెడుతున్నారని తెలిపారు. విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు రెండు జతల దుస్తులు నాణ్యమైన మధ్యాహ్న భోజనం, కంప్యూటర్ ద్వారా విద్య అందిస్తున్నామని వారు తెలిపారు. ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల నాయకులు గోపాల్ జిల్లా నాయకులు జయంతి అజయ్,నరేష్ ,ఎం శ్రీనివాస్, చిన్నయ్య, నాగమద్దిలేటి తదితరుల నాయకత్వంలో ప్రచార జాత మండల వ్యాప్తంగా జయప్రదంగా నిర్వహించి గ్రామస్తులను చైతన్యం చేయడం జరిగింది.

## మహిళలకు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం




**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పసుపుల గురుదత్త దేవాలయం వద్ద మహిళలకు షి టీమ్ పోలీసులు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ... నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలు విద్యార్థులు ఎవరైనా వేధింపులకు గురైన మానసికంగా శారీరకంగా బాధపెట్టిన ధైర్యంగా నారాయణపేట షి టీమ్ పోలీసులకు 8712670398 కి సమాచారం ఇవ్వాలని అన్నారు. మహిళలు ప్రయాణం చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆసులకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి ఇవ్వాలని షి టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు జ్యోతి, కవిత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పురంలో శ్రీరంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు

## - బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరించిన ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ మండల పరిధిలోని శ్రీపురంలోని అత్యంత పురాతన శ్రీరంగనాయకస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 4నుంచి 7 వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు బ్రహ్మోత్సవ వేడుకల కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మకర్త రంగాచార్యులు మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా జూన్ 4న అభిషేకం, తిరుమంజనం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యా వచనం, రక్షా బంధనం, అంకురా ర్పణ, 5న అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, గరుడ ముద్ద, భేరీ పూజ, దేవతాహ్వానం, 6న ఉదయం శ్రీ గోదా రంగనాయకస్వామి కల్యాణం, సాయంత్రం రథోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే జూన్ 7న మహా పూర్ణాహుతి, చక్రస్నానం, దేవతోద్వాసన, ద్వాదశరాధన, ధ్వజారోహణం, కుంభ ప్రోక్షణ తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. వేలాదిగా తరలివచ్చే భక్తుల కోసం ఏర్పాట్లు చేసినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఆలయ కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, వినోదాచార్యులు, గంధం ప్రసాద్, చంద్రనారాయణ, వరదయ్య, దురెడ్డి రవీందర్ రెడ్డి, మారం మాధవ్ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, మల్లికార్జున్, టీవీ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాణి అహిల్యాబాయి త్రిశత జయంతి

## - చేనేత కార్మిక అక్కా చెల్లెళ్లకు డీకే అరుణ అండ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రాణి అహిల్యాబాయి త్రిశత జయంతి ఉత్సవాల సందర్భంగా రాణి అహిల్యా భాయి 18 వ శతాబ్దంలోనే చేనేత పరిశ్రమకు చేయూతనిచ్చి మహిళా సాధికారతకు బాసటగా నిలిచారని ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో రాణి అహిల్యాబాయి చరిత్రను వివరించాలని చేనేత కార్మికులతో వారి సమస్యల గురించి తెలుసుకోవాలి కేంద్రం ఇచ్చిన పిలుపుమేరకు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అతిథిగా విచ్చేసిన ఎంపీ డి కె అరుణ జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ సీనియర్ నాయకులు నాగరావు నామాజీ , రతంగ్ పాండురంగ రెడ్డి , పగడాకుల శ్రీనివాస్ లక్ష్మీకాంత్ రెడ్డి లక్ష్మీ శ్యాంసుందర్ మరియు కార్యకర్తలు చేనేత కార్మికులతో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ అతి చిన్న వయసులో వివాహం జరిగిన అహిల్యాబాయ్ అతి చిన్న వయసులో భర్త మరణం సతీసహగమనాన్ని తిరస్కరించి రాజమాతగా రాజ్యపని పరిపాలన కోసం పూనుకుంటుంది ఒక వితంతువుగా రాజ్య పరిపాలన చేసిన మహిళగా వితంతువుల హక్కుల కోసం పోరాడిన మహిళగా భర్త ఆస్తిలో వాటా కోసం పోరాడిన మహిళగా మధ్యప్రదేశ్ నాటి మహిష్మతి కేంద్రంగా చేసుకొని రాజ్య పరిపాలన అక్కడ వాణిజ్య మరియు వస్త్ర పరిశ్రమలను నెలకొల్పి చేనేత కార్మికులను కళాకారులుగా గుర్తించిన చేనేత వస్త్రాలను పరిచయం చేసిన మహిళగా, సోమనాథ నుంచి గయా వరకు రామేశ్వరం నుంచి కాశి వరకు భారతదేశంలోని ప్రముఖ దేవాలయాలను పునరుద్ధరణ చేసి దేవాలయాలకు పునర్ వైభవం తెచ్చిన మహిళా మూర్తిగా పేరుగాంచింది అహిల్యాబాయ్ హెూల్కర్ అంటూ ఆమె గురించి కొనియాడడం జరిగింది.

## ఆశించిన ప్రగతి సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)







నారాయణపేట జిల్లాలోనూ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ లలో ఫాగింగ్ యంత్రాలు లేవని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సీజన్ ఈ సారి ముందే ప్రారంభం అయిందని వైద్య, ఆరోగ్య, పంచాయతీరాజ్, మున్సిపాలిటీల అధికారులు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను మంత్రి వివరించారు. జూన్ మొదటి,లేదా రెండో వారంలో వైద్య ఆరోగ్యశాఖపై నారాయణపేట, మహబూబ్ నగర్ లలో ప్రత్యేక సమీక్ష చేస్తానని తెలిపారు. కలెక్టర్లు ప్రభుత్వానికి పంపించే రిపోర్ట్ లను ఆయా జిల్లాల శాసన సభ్యులకు కూడా పంపించాలని మంత్రి సూచించారు. నారాయణపేట నుంచి మహబూబ్ నగర్ జిల్లా ఆస్పత్రికి వచ్చే రోగులను మహబూబ్ నగర్ నుంచి అంబులెన్స్ డ్రైవర్లు హైదరాబాద్ లోని వెల్ నెస్ సెంటర్ కు తీసుకువెళ్తున్నారని మంత్రి దామోదర రాజనర్సింహ కు నారాయణపేట, మక్తల్ ఎమ్మెల్యే లు ఫిర్యాదు చేశారు. స్పందించిన మంత్రి అంబులెన్స్ డ్రైవర్ల వ్యవహారంపై విచారణ చేపట్టాలని ఆదేశించారు. కలెక్టర్లు, జిల్లా అధికారులు పౌష్టికాహారం, విద్య, ఆరోగ్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అంగన్ వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆసుపత్రులను రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సూచించారు. వాటితో పాటు జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులను ప్రతీ నెల తనిఖీ చేసి రిపోర్టు తయారు చేయాలన్నారు. మహబూబ్ నగర్ జిల్లా ఆస్పత్రికి గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఎం. ఆర్. ఐ , త్వరలో ఏర్పాటు చేయిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే సి.టి.స్కాన్ కూడా ఏర్పాటు చేస్తామని, అలాగే జాతీయ రహదారి పై ప్రతి 35 కిలో మీటర్ల కు ఒకటి చొప్పున ట్రామా సెంటర్, మహబూబ్ నగర్ లో రీజియనల్ క్యాన్సర్ సెంటర్ ను, ఆర్గాన్ రిట్రీవల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. సమావేశంలో జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. నకిలీ విత్తనాల ను టాస్క్ ఫోర్స్ టీమ్ లు తనిఖీ లు నిర్వహించి కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. మన ప్రభుత్వం వచ్చాకే వరి కి బోనస్ ఇస్తున్నామని, ఆ క్రెడిట్ మన ప్రభుత్వానికే దక్కాలన్నారు. నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఎంత మంది రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి సి.ఎం.అర్ బకాయి లు ఉన్నారని జూపల్లి అధికారులను ప్రశ్నించారు.మహబూబ్ నగర్ లో 2023-24కు సంబంధించి ఒక మిల్లర్ 3.7 కోట్ల బకాయిలు ఉన్నారని, నారాయణపేట లో 10 రైస్ మిల్లర్ల నుంచి 2019-20 నుంచి ఇప్పటిదాకా 53 కోట్ల బకాయి ఉన్నారని అధికారులు తెలపగా, వారి నుంచి కలెక్టర్లు రికవరీ చేయాలని మంత్రి జూపల్లి అధికారులను ఆదేశించారు. . వరి ధాన్యం కొనుగోలు లో తరుగు లేకుండా చూడాలన్నారు. ఈ విషయంపై దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ. నియోజకవర్గాల వారీగా ఈ యాసంగిలో ఎంత మంది రైతులతో ఎంత ధాన్యం కొనుగోలు చేశాం, ఎంత మంది రైతులకు బోనస్ వచ్చిందనే వివరాలను,పంట నష్టం ఎంత జరిగింది,నష్ట పరిహారం వచ్చిన వివరాలను, వరి సేకరణ నియోజకవర్గం వారీగా వివరాలు ఎమ్మెల్యే లకు పంపించేలా చూడాలని మంత్రులను కోరారు. అలాగే జిల్లాల లో నకిలీ విత్తనాలపై ఎన్ని కేసులు నమోదు చేశారు.ఎన్ని కేసులు నమోదు చేశారని అడిగి తెలుసుకున్నారు. పైలెట్ మండలంలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ?ఎటువంటి భూ సమస్యలు ఉన్నాయి.? భూ భారతి చట్టం ప్రకారం తహశీల్దార్,అర్.డి. ఓ,అదనపు కలెక్టర్ తమ దగ్గరకు వచ్చిన దరఖాస్తులు నిర్దేశిత సమయం లోగా పరిష్కారం చేయాలన్నారు. ప్రభుత్వ భూములు,అన్యాక్రాంతం భూములు వివరాలు సమాచారం అందించేందుకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ ,వాట్సాప్ నెంబర్ ప్రజలకు తెలుపాలని మంత్రి జూపల్లి కృష్ణా రావు కలెక్టర్లకు సూచించారు. అయితే సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చైర్మన్ గా ప్రభుత్వ భూముల పంపిణీ కి ఒక అసైన్డ్ కమిటీ ఉండేదని, మళ్ళీ ఆ కమిటీని ఏర్పాటు చేయాలని మంత్రులను కోరారు. కోయిల కొండ లో ఉన్న సీ హెచ్ సి ఆస్పత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బేస్ మెంట్ వేసుకున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింప చేయాలని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కోరారు. గండిడ్ మండలంలో బీపీ, షుగర్ మాత్రలను పంపిణీ చేయడం లేదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో మహబూబ్ నగర్ జిల్లా అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావు లు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, ముడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జీ మంత్రికి ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ కి. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శాలువా కప్పి, బోకే అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే తో పాటు మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, ఫైసల్, అజ్మత్ అలి తదితరులు ఉన్నారు.

## వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటిద్దాం

### - పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డిఅన్నారు. మదనపురం మండలం దుప్పల్లి గ్రామంలో శుక్రవారం నాడు డ్రైడే కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్య సిబ్బందితో కలిసి లార్వాలు ఉన్న ఇండ్లను గుర్తించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత వానకాల సీజన్ లో దోమల వల్ల మలేరియా, చికెన్ గున్యా,మెదడు వాపు,ఫైలేరియా,డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఇంటి పరిసరాల చుట్టూ,నీటి తొట్టెలో నీరు నిల్వ ఉండకుండా దోమలు,ఈగలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతిరోజూ కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని,రాత్రి వేళల్లో దోమతెరలు వాడాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీదేవి, అంగన్వాడి కార్యకర్త సుజాత,ఆశా కార్యకర్తలు జిలేఖ భేగం, భాగ్యరాణి, శాయది తదితరులు పాల్గొన్నారు.

## గోప్లాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కింగ్



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గోప్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి హౌసింగ్ కార్పొరేషన్ ఎఇ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ తోకల చెన్నయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మార్కింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ ప్రొసీడింగ్స్ అందజేయడం జరిగిందని, నిబంధనల మేరకు మార్కింగ్ ఇచ్చి నిర్మాణ పనులు మొదలు పెడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమణారెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ వనం కృష్ణయ్య , ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రతాప్ రెడ్డి , ఆంజనేయులు , పంచాయతీ సెక్రెటరీ అరవింద్ కుమార్ , ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు తోకల నాగమణి నాగరాజు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నేడు ఛలో వరంగల్, పాలమూరు నుండి పెద్ద ఎత్తున తరలుదాం

## - ఎమ్మార్పిఎస్ ,ఎమ్మెస్పీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి టైగర్ జంగయ్య మాదిగ



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** పద్మశ్రీ పురస్కారం అందుకుని ఢిల్లీ నుండి రాష్ట్రానికి విచ్చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగను ఘనంగా స్వాగతించేందుకు చేపట్టిన నేటి చలో వరంగల్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి టైగర్ జంగయ్య మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం జడ్చర్లలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలనుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడి వర్గీకరణ చట్టాన్ని ఈ మధ్యనే సాధించు కొన్నామని అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజల సమస్యలైన వృద్ధుల,వితంతువుల పెన్షన్ పెంచడం కోసం,గుండె జబ్బులతో భాద పడుతున్న చిన్నారి పిల్లల కోసం పోరాడి ఆరోగ్య శ్రీ పథకాన్ని సాధించడం,ఆరు కిలోల బియ్యాన్ని సాధించడం,ప్రమోషన్లలో రిజర్వేషన్ సాధించడం తదితర సమస్యలపై పోరాడి విజయాలు సాధించిన తీరును కేంద్ర ప్రభుత్వం గుర్తించి మందకృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించుకుందని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్న తర్వాత ఢిల్లీ నుండి వరంగల్ వస్తున్న శుభ సందర్భంగా ఆయనను ఘనంగా స్వాగతించేందుకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని మాదిగ, ఉపకులాల నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరాలని ఎమ్మార్పిఎస్, ఎమ్మెస్పీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి టైగర్ జంగయ్య మాదిగ పిలుపునిచ్చారు. 31వ తేదీ సాయంత్రం 04 గంటలకు వరంగల్ రైల్వేస్టేషన్ నుండి ర్యాలీ మొదలై కాళోజి కళాక్షేత్రం వరకు కొనసాగుతుందని, నాయకులు సమయపాలన పాటించాలని అన్నారు. అనంతరం ఎమ్మార్పిఎస్,ఎమ్మెస్పీ, అనుబంధ సంఘాల జాతీయ కమిటీ సమావేశం ఉంటుందని, సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ మీద చర్చ జరుగుతుందనీ ముఖ్య నాయకులు తప్పక హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చళ్ళ వినోద్ కుమార్ మాదిగ, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు కందూరి యాదయ్య మాదిగ, సీనియర్ నాయకులు పెరుమాళ్ళ జంగయ్య మాదిగ, కేశవులు మాదిగ, నరసింహ మాదిగ, నర్సిములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల నమోదుకై ప్రచార జాతా




**వంగూరు మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొంది ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎ చిన్నయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని సీఎం సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు నిర్వహించబడిన బడిబాట ప్రచార జాతను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన శిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని విశాలమైన తరగతి గదులు లైబ్రరీ లేబరేటరీ లు ఆట స్థలాలు ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు వర్క్ బుక్కులు ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని దీంతోపాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం వారానికి మూడు సార్లు కోడిగుడ్లు రాగిజావ అందిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి ఫీజుల భారం లేని ఉచిత విద్యను పొందాలని విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని ఆయన తెలియజేశారు. గుడి మసీదు చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉండాలన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు ఈరోజు నుండి జూన్ 5 వరకు ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. దీంతోపాటు రంగాపూర్ పోల్కంపల్లి డిండి చింతపల్లి గ్రామాలలో బడిబాటను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం సుధారాణి యుటిఎఫ్ మండల కమిటీఅధ్యక్షులుఈ.జంగయ్య యుటిఎఫ్ సీనియర్ నాయకులు టీ దుర్గాప్రసాద్ జిల్లా నాయకులు నాగభూషణం మల్లీఖార్జున్ శ్రీను లక్ష్మణ్ శివ ప్రేమ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మన పిల్లల్ని మన ఊరి బడిలోనే చేరుద్దాం

## - టీఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బడలపై ప్రచార జాత




**జడ్చర్ల మేజర్ న్యూస్ :** మన ఊరి పిల్లలను మన ఊరిలోని ప్రభుత్వ బడిలోనే చేర్పిద్దామని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ నర్సింలు పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పించాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం జడ్చర్ల మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రచార జాత చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ నర్సింలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టీఎస్ యుటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జడ్చర్ల మండలంలోని బండమీది పల్లి, పెద్దపల్లి, వల్లూరు, కిష్టారం, పోలేపల్లి, గొల్లపల్లి, లింగం పేట, కోడ్గల్, గంగాపూర్, గ్రామాలలో ప్రచారం నిర్వహించినట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని, ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఉన్నత విద్యా అర్హతలు కలిగి ఉన్నారని , వారు అనుభవంతో బోధిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియం కూడా ఉందన్నారు. విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల బట్టలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, కంప్యూటర్ ద్వారా విద్య అందిస్తున్నామనీ తెలిపారు. ప్రభుత్వం పాఠశాలల్లో ఎన్నో పథకాలను ప్రవేశపెడుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతో పాటు క్రీడలు, పాటలు,యోగ అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలను కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు, యం. మన్యం, శ్రీనివాస్, మండల నాయకులు, సి. వెంకటయ్య , కే. రమేష్, , కె. కృష్ణ, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవు

## - ఉడుములు వేటాడిన నలుగురిపై కేసు నమోదు - ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఈశ్వర్



**లింగాల, మేజర్ న్యూస్:** నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడితే చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తప్పవని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఈశ్వర్ హెచ్చరించారు. శుక్రవారం లింగాల అటవీ శాఖ క్షేత్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నల్లమల ప్రాంతంలో ఉడుములు వేటాడుతున్న నలుగురిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న అటవీ శాఖ సిబ్బందికి నల్లమల అటవీ ప్రాంతంలోని రమేష్ గుండాల వద్ద రెండు కుక్కలతో నలుగురు వ్యక్తులు సంచరిస్తూ తారసపడ్డారని తెలిపారు. ఉడుములు వేటాడి తీసుకెళ్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పద్మన్నపల్లి గ్రామానికి చెందిన కాట్రాజు రాజు,కాట్రాజు నిరంజన్, రాయ బాలయ్య ,బల్మూరి లింగస్వామి అనే నలుగురు వ్యక్తుల నుండి 3 చనిపోయిన అఉడుములను అదేవిధంగా 6 బతికి ఉన్న ఉడుములను స్వాధీనం చేసుకొనున్నట్టు తెలిపారు. ఉడుములను ఉన్న ప్రదేశాలను గుర్తించడానికి వీరు కుక్కలను ఉపయోగించారని తెలిపారు. వన్యప్రాణుల రక్షణ చట్టం ప్రకారం అటవీ జంతువులను వేటాడడం నేరమని అన్నారు. దట్టమైన నల్లమల అడవి ప్రాంతంలో ఉన్న వన్యప్రాణుల రక్షణకు ప్రభుత్వపరంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అడవులను పరిరక్షించడంతోపాటు వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అడవులను నరికిన వన్యప్రాణులను వేటాడిన చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జయదేవ్, ధారారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

శనివారం 31 మే 2025

## శ్రీ రేణుకా ఎల్లమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యేలు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణం లో కొలువైన శ్రీ రేణుకా ఎల్లమ్మ ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేలకు వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వైభవం..ఒగ్గు డోలు విన్యాసం : శివానందా స్వామి





**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాష సంస్కృతికశాఖ ఒగ్గు రవి ఆధ్వర్యంలో ప్రజా కళల పరిరక్షణలో భాగంగా మహిళల బోనాల కోలాటం, ఒగ్గు డోలు మహా విన్యాసం ముగింపు ఉత్సవం జనగాం జిల్లా కేంద్రం మాణిక్యపురం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తకోట శివానంద స్వామి, ఉపాసన,చంద్రశేఖర్ గార్లు పాల్గొనటం జరిగింది. ఒగ్గు విన్యాసం, బోనాల కోలాటం 150మంది చిన్నారులు, యువత, మహిళలు పాల్గొని తమ కళ నైపుణ్యాన్ని చాటి చెప్పారు.. శివానంద స్వామి మాట్లాడుతూ కళ అనేది ఒక వరం అని అందులో తెలంగాణ రాష్ట్ర వైభవం అనేది మన కలలతోనే ముడిపడి ఉందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒగ్గు డప్పు దరువు అనేది ఎంతగానో సహకరించిందని తెలియచేసారు.. ఒగ్గు కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలని రాష్టంలో చుక్క సత్తాయ్య పేరు మీద కళాక్షేత్రం ఏర్పాటు చేయాలనీ అంతరిస్తున్న జానపద, ఒగ్గు కళలను భావితరాలకు అందించాలని తెలియచేసారు.

## పర్యావరణం మానవాళికి మనుగడ : ఆదిత్య పరాశ్రి స్వామి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మానవాళికి పర్యావరణం తోనే మనుగడ అని బిజ్వార పీఠం ఆదిత్య పరాశ్రీ స్వామి అన్నారు. శుక్రవారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత సంవత్సరం జూన్ 22 అలంపూర్ నుంచి హైదరా బాదుకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటుకుంటూ కృష్ణ స్వామి పాదయాత్ర చేసిన సందర్భా న్ని పురస్కరించు కొని తిరిగి ఈ వానకాలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలో అంబాత్యాక్షేత్ర పీఠాధిపతి డా. ఆదిత్య పరాశ్రీ గురువు చేత అంబాత్రేయ క్షేత్ర పీఠంలో మహా బిల్వపత్రి, ఉసిరి, నేరేడు, రావి, మొదలగు మొక్కలను గురుస్వామిచే నాటించడం జరిగింది. అంబాత్రయ క్షేత్ర పీఠాధిపతి డా ఆదిత్య పరా శ్రీ మాట్లాడుతూ కృష్ణ సాగర్ పర్యావరణ క్షణ కొరకు 12 సంవత్సరాల నుంచి నిరంత రం మొక్కలు నాటే కార్యక్ర మం చేపట్టడం చాలా గొప్ప విషయంఅన్నారు. మీరు చేస్తున్న కృషికి భవంతుని అనుగ్రహం తప్పకుండా ఉంటుందనీ భవిష్యత్తులో మీరు మంచి కార్యక్రమాలు చేసే విధంగా మీకు అనుగ్రహం లభిస్తుందని దీవెనలు అందించారు. కార్యక్రమంలో అశ్విని మణిదీప్. రాఘవేంద్ర వనపర్తి పట్టణ తాజా కౌన్సిలర్ నందిమల్ల భువనేశ్వరి, నందిమల్ల శ్యాం , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు అండగా మోదీ ప్రభుత్వం

**- ప్రధానమంత్రి జన్ మన్ యోజన ద్వారా ప్రతి చెంచు కు శాశ్వత గృహాలు అందిస్తున్న మోదీ ప్రభుత్వం**

**- బిజెపి జిల్లా కార్యదర్శి ఇస్లావత్ శీను నాయక్**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక వివేకానంద విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి నాయకులు పూలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా కార్యదర్శి ఇస్లావత్ శీను నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరము రైతులకు మద్దతు ధర పెంచుతూ రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఖరీఫ్, రబ్బి, పంటలకు మద్దతు ధర పెంచుతూ ఈ పంటకు రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తూ అదేవిధంగా క్రాప్ లోన్ పై రాయితీ ప్రకటించిన సందర్భంగా రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని,అదే మాదిరిగా మన తెలంగాణలో అత్యధికంగా సాగు చేస్తున్న పత్తి పంటకు క్వింటాలుకు 589 రూపాయలు పెంచడంతో తెలంగాణ ప్రాంతాలలో ఉన్న సన్న చిన్న కారు, రైతులకు సాగు నీరు, వసతిలేని రైతులకు లబ్ధి చేకూరే విధంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం తెలంగాణ రైతుల పక్షాన సంతోషం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఉన్నటువంటి తెలంగాణలో ఉన్నటువంటి ప్రభుత్వం అధికారులు రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు ఇచ్చి రైతుల ముఖంలో చిరునవ్వు చూడడానికి సహకరించాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ డిమాండ్ చేశారు. అదే మాదిరిగా ప్రధానమంత్రి జన్ మన్ యోజన పథకం నుండి తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి ఆదివాసి చెంచు బిడ్డలకు ప్రతి ఒక్క కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలని సంకల్పంతో నరేంద్ర మోడీ ఈ పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,కావున అధికారులు ఎవరీ ప్రలోభాలకు తలగకుండా నిజమైన లబ్ధిదారులను గుర్తించి చెంచు బిడ్డల కండ్లలో ఆనందం చూడాలని మనవి చేశారు. భారతీయ జనతా పార్టీ తరఫున రాబోయే రోజుల్లో ప్రతి చెంచుపెంటలో తిరిగి ఏ ఒక్క లబ్ధిదారునికి అన్యాయం జరిగిన అధికారుల పైన చర్యలు తీసుకునే అంతవరకు భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని, ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చేంతవరకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు,అమ్రాబాద్ మాజీ అధ్యక్షులు గోలి రాజు, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నోముల చంద్రయ్య గౌడ్, కిసాన్ మోర్చా సీనియర్ నాయకులు నోముల శంకర్ గౌడ్, ఎర్ర గిన్నెల వెంకటేష్ చారి, కుందేల మహేష్ యాదవ్, కంచర్ల అజయ్, నాగరాజు యాదవ్, నోముల పరమేష్, ఎలిజాల గణేష్, ప్రశాంత్, రాకి, శంకర్ గౌడ్, అక్షయ్, అరవింద్ యాదవ్, నోముల తిరుపతయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# భగీరథుడి పట్టుదల అందరిలో ఉండాలి..

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి - మరికుంటలో భగీరథ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే.**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గంగను దేవి నుంచి భూమికి దింపిన మహాతపస్వి భగీరథుడు గంగను దివి నుంచి భూమికి దింపిన మహా తపస్వి భగీరథుడని భగీరథుడి సహనం పట్టుదల ప్రతి ఒక్కరిలోనూ ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు శుక్రవారం వనపర్తి పట్టణంలోని మర్రికుంటలో నూతనంగా ఏర్పాటుచేసిన ఏకశిల భగీరథ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భగీరథుడి పట్టుదల మనందరిలోన ఉండాలని మనం చేపట్టే పనులను పూర్తి చేసే వరకు వదిలిపెట్టకూడదని ఎమ్మెల్యే సూచించారు తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించబోతుందని అందులో సగరులకు సైతం రాజకీయపరమైన అవకాశాలు రాబోతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వనపర్తి నియోజకవర్గంలో జిల్లా స్థాయి నామినేటెడ్ పదవికి మన సగర సోదరుడైన గోవర్ధన్ సాగర్ ను నియమించామని ఎమ్మెల్యే తెలిపారు దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ %హ% రాజశేఖర్ రెడ్డి హయాంలోని సగరులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించిన ప్రభుత్వం ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే గుర్తులు చేశారు సగరుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో ఒక సమావేశం ఏర్పాటు చేసుకుందామని మీ సంఘంలోని ముఖ్యులు మాట్లాడుకునే సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు వనపర్తి పట్టణంలోని సగరుల కోసం కళ్యాణ మండపాన్ని సంబంధించి నివేదికలు తయారు చేయాలని ఎమ్మెల్యే సంఘం నాయకులకు సూచించారు కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, సగర సంగం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు వనపర్తి పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ గురుకులం ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**- ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి**



**లింగాల, మేజర్ న్యూస్:** తెలంగాణ గిరిజన సంక్షేమ మినీ గురుకులం యందు 2025-26 విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతి తో పాటు బ్యాక్ లాగ్ ఖాళీలు భర్తీ చేస్తూ రెండవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో (సీబీఎస్ఈ సిలబస్) ప్రవేశము కొరకు గిరిజన బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తూ మహబూబ్ నగర్ రీజియన్ ప్రాంతీయ సమన్వయ అధికారి సుధాకర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు లింగాల గిరిజన బాలికల మినీ గురుకులం ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి శుక్రవారం తెలిపారు. అర్హులైన గిరిజన విద్యార్థినీలు ఈనెల 6 తేదీ వరకు దరఖాస్తులను లింగాల మినీ గురుకులంలో చేసుకోవాలని సూచించారు. 9వ తేదీన లాటరీ తీయబడుతుందని, 12వ తేదీన కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలలో ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. ఒకటవ తరగతి యందు (30 సీట్లు), రెండవ తరగతి బ్యాక్ లాగ్ ఖాళీలు(15), మూడవ తరగతి బ్యాక్ లాగ్ ఖాళీలు (15) ఐదవ తరగతి బ్యాక్ లాక్ ఖాళీలు (7) మొత్తంగా 67 సీట్లను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. లింగాల మండలం లోని విద్యార్థినులకు మాత్రమే మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ఒకవేళ ఈ మండలం నందు అట్టి విద్యార్థినీలు లేనట్లయితే పక్క మండలాల వారికి అవకాశాలు కల్పించబడుతుందని వెల్లడించారు. గిరిజన విద్యార్థులకు మాత్రమే సీట్లు ఉన్నాయన్నారు. ఎంపికైన విద్యార్థినిలకు ఉచిత వసతి, భోజనం, నోటు పుస్తకాలు, బెడ్స్, దుస్తులు మొదలగు సౌకర్యాలు కల్పించబడునని తెలిపారు. వివరాలకు 90149 87924 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని సూచించారు. ఇట్టి అవకాశాన్ని అర్హులైన గిరిజన బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** మండలంలోని మద్దూరు గ్రామంలో గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.గ్రామంలో శ్రీ మైసమ్మ, లక్ష్మమ్మ దేవత విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు.గురువారం వేద పండితులచే చండీయాగం, నవగ్రహ ఆరాధన, అభిషేకం, హెూమాలు నిర్వహించారు.శుక్రవారం ఉదయం మిథున లగ్నంలో యంత్ర స్థాపన (ప్రాణ ప్రతిష్ట) హెూమం, పునర్వసు నక్షత్ర శుభ పుష్కరాంతం శుభముహూర్తంలో శ్రీ మైసమ్మ, లక్ష్మమ్మ దేవత విగ్రహాలను ప్రతిష్ట ను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.అమ్మవార్ల దేవాలయం ముందు కుంభాభిషేకం పూజలో గ్రామ మాజీ సర్పంచ్ అంజనమ్మ బాల వర్ధన్ ,దామోదర్ యాదవ్ దంపతులు, డీలర్ రాజు దంపతుల తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.అనంతరం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శనివారం నుంచి సోమవారం వరకు శ్రీ మైసమ్మ మరియు లక్ష్మమ్మ దేవతల ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## డ్రై డే ను నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆదేశానుసారం డ్రై డే (పొడి దినం )లో భాగంగా ప్రతి ఇంటిని మరియు పరిసరాలను పరిశీలించడం జరిగింది, ప్రతి శుక్రవారం ఇంట్లో ఉన్నడ్రమ్ములు, సిమెంట్ తొట్టి లో నీటి నిల్వలను పారబోసి ఆరినాక మళ్ళీ నీళ్లు నింపుకోవాలి అని అలాగే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని, వాడిన కొబ్బరి బొండాలు, పాత టైర్లు , కూలర్స్, మొదలైన వాటిలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని లేకుంటే దోమలు కుట్టడం వలన డెంగ్యూ, మలేరియా,ఫైలేరియా, (బోధకాలు)లాంటి ప్రమాదకర జబ్బులు వస్తాయని ప్రజలకు వివరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఆర్ ఆర్ టి టీమ్ పర్యవేక్షకుడు ఆర్ శంకర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకుడు వెంకటేష్, చెంద్రశేఖర్ ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల ఫీల్డ్ అసిస్టెంట్ల బకాయి వేతనాలు విడుదల చేయాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్





**పాలమూరు మేజర్ న్యూస్ :** ఫీల్డ్ అసిస్టెంట్ ల పెండింగ్ వేతనాలు,ఉపాధి హామీ కూలీల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మహబూబ్నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం డిఆర్డిఏ పీ డీ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు వి హన్మంతు,సహాయ కార్యదర్శి భగవంతు ఎం రాములు వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ శివలిలా ఫీల్డ్ అసిస్టెంట్ లో యూనియన్ జిల్లా నాయకులు అనువాడ వెంకటయ్య, నర్సింలు, సాయిలు, చంద్రశేఖర్, వెంకటయ్య, మొగులయ్య, కొండయ్య ఉపాధి కూలీలు మంజుల, నీలమ్మ, చెన్నయ్య, గొల్ల దాసు, జయమ్మ నాగలక్ష్మి, పాల్గొన్నారు.

# నేడు స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ విగ్రహావిష్కరణ

**- హాజరుకానున్న సినీ రాజకీయ ప్రముఖులు - సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్**

**- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు**



**పాలమూరు మేజర్ న్యూస్:** పద్మభూషణ్ అవార్డు గ్రహీత బహుముఖ ప్రజ్ఞాశాలి సినీ నిర్మాత స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని మహబూబ్నగర్ జిల్లా కేంద్రం లో ఆవిష్కరించనున్నట్లు సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు టీ. రమేష్ బాబు తెలిపారు. పట్టణంలోని పాత డీఈఓ కార్యాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన విగ్రహావిష్కరణకు సంబంధించిన విషయం పై ఆయన శుక్రవారం సూర్య దినపత్రిక విలేఖరి తో ప్రత్యేకంగా మాట్లాడారు. సాంకేతికంగా తెలుగు సినిమా దిశ, దశనిమార్చిన హీరోగా దర్శకుడిగా నిర్మాతగా తెలుగు చిత్ర పరిశ్రమ చరిత్రలో సువర్ణ ధ్యాయాన్ని లిఖించిన వెండితెర విప్లవ జ్యోతి సూపర్ స్టార్ కృష్ణ నేటి తరాలకు ఆదర్శంగా నిలి చారని తెలిపారు.వారి కుమారుడు మహేష్ బాబు సైతం అదే స్ఫూర్తి తో ముందుకు సాగడం గొప్ప విషయం అన్నారు. వారి పై అభి మానంతో సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అసోసియేషన్ తరుపున నిర్ణయించినట్టు తెలిపారు. కళా రంగంలో ప్రసిద్ధిగాంచిన ఆయన గొప్ప దనాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 2009లో పద్మభూషణ్ అవార్డు అందుకున్నారని, 1989లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా ఎన్నికయ్యారని, కళా రంగంలోనే కాక, రాజకీయ, సామాజిక సేవ రంగంలోనూ ఎంతోమంది కి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.నేడు జరగ నున్న విగ్రహవిష్కరన మహెూత్సవానికి ముఖ్యఅతిథిగా మహబూబ్నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి, ఎంపీ డీకే అరుణ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, సినీ హీరోలు సుధీర్ బాబు గల్లా అశోక్ బాబు హాజరుకానున్నారని తెలిపారు. వారితోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు , అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు చెందిన యువత, పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అసోసియేషన్ ప్రతినిధులు బోయ మధు, సుధాకర్ రెడ్డి, రాజగోపాల్,పవన్ నిర్వహణలో కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

**- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి**





**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.మండల పరిధిలోని కూచూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో దేవతా విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం ఈనెల 28వ,తేదీనుండి30వ,తేదీ వరకు ఆగమశాస్త్రం ప్రకారం గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ(రవి)మాజీ ఎంపిటిసి భోజయ్య చారి, నాగిరెడ్డి, సంజీవరెడ్డి, తాన్యం సురేష్,ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమైంది.శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ సీతారాములు, శివపార్వతులు, కోట మైసమ్మ, కట్ట మైసమ్మ, పోచమ్మ, పోతురాజు, నాగదేవతలు, నాభిశిల (బొడ్రాయి) విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో శుక్రవారం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి,అభిమన్య రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషి దైవచింతన కలిగి ఉండాలని,ప్రతి గ్రామంలో దైవారాధన,నిత్య దైవ కైంకర్యాలు జరగాలని,భావితరాల చిన్నతనం నుంచి దైవం వైపు మళ్ళించాలని,ఆ దైవనుగ్రహంతో గ్రామాలలో పాడిపంటలు పుష్కలంగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. తదనంతరం మండల సింగిల్ విండో చైర్మన్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడెమోని నరసింహులు మనుమని డోలాహరణ కార్యక్రమం మండల కేంద్రంలో నీలకంఠ మినీ ఫంక్షన్ హాల్ లో జరుగగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి,అభిమన్య రెడ్డిలు హాజరై చిన్నారి బాలుని ఆశీర్వదించి,మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లెపాగ నర్సింలు మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాజీ ఎంపీ శ్రీనివాస్ రెడ్డిల వెంట బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ వాల్యా నాయక్,మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు అనంతయ్య ,శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్,చెన్నయ్య,రుద్రారం కృష్ణయ్యగౌడ్, యాదయ్య, తిరుపతయ్య,తదితరులు ఉన్నారు.

## డ్రై డే సందర్బంగా దోమల పెరుగుదలను అరికట్టడానికి డాక్టర్‌తో సూర్య దిన పత్రిక





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** శుక్రవారం (డ్రై డే ) రోజున దోమల పెరుగుదలను అరికట్టడానికి చేయవలసిన పనులను గూర్చి సూర్య దిన పత్రిక మండల విలేకరి కొన్ని సందేహాలు అడిగారు. సూర్య రిపోర్టర్ : దోమలు వృద్ధి చెందకుండా నిరోధించడం ఎలా ? డాక్టర్ శివకాంత్ : నీటి నిల్వలను శుభ్రం చేయడం ఇంటి చుట్టూ నిలిచిన నీటిని తొలగించండి. దోమలు నీటిలో గుడ్లు పెడతాయి, కాబట్టి బకెట్లు, డ్రమ్ములు, పాత టైర్లు, గిన్నెలు లేదా ఇతర పాత్రలలో నీరు నిల్వ ఉండకుండా చూడండి. వాటర్ ట్యాంకులు, కూలర్లు మరియు ఫ్లవర్‌పాట్‌లను ఖాళీ చేసి, శుభ్రం చేయండి. సూర్య రిపోర్టర్ : విధుల్లో డ్రైనేజీ వ్యవస్థను తనిఖీ చేస్తున్నారా? డాక్టర్ శివకాంత్ : ఇంటి దగ్గర ఉన్న గట్టర్లు, డ్రైనేజీ పైపులు శుభ్రంగా ఉన్నాయో లేదో తనిఖీ చేస్తున్నాము , గ్రామాల్లో తెలియజేస్తున్నాము. అవి మూసుకుపోయి ఉంటే, నీరు నిలిచి దోమలకు అనుకూలంగా మారుతుంది. కాలువల్లో చెత్త లేదా ఆకులు ఉంటే వాటిని తొలగించండి. ఇంటి చుట్టూ శుభ్రత: ఇంటి పరిసరాల్లో చెత్త, పాత వస్తువులు లేదా ఆకులు చేరకుండా శుభ్రం చేయండి. ఈ ప్రదేశాలు దోమలకు ఆశ్రయం కల్పిస్తాయి. తడి చెత్తను వేరు చేసి, డస్ట్‌బిన్‌లను మూసి ఉంచండి. సూర్య రిపోర్టర్ : దోమల నివారణ చర్యలు ఎలా తీసుకుంటున్నారు? డాక్టర్ శివకాంత్ : ఇంట్లో దోమతెరలు లేదా కిటికీలకు జాలీలు అమర్చండి. వాటర్ స్టోరేజ్ పాత్రలను కవర్ చేయడం: నీటి డ్రమ్ములు, బకెట్లు మరియు ట్యాంకులను గట్టి మూతలతో కప్పి ఉంచండి. నీటి ట్యాంకులలో గప్పీ మత్స్యాలను వదలడం దోమల లార్వాలను తినడంలో సహాయపడుతుంది. సూర్య రిపోర్టర్ : సముదాయ కార్యకలాపాలు ఎలా జరుగుతున్నాయి ? డాక్టర్ శివకాంత్ : పొరుగువారితో కలిసి సముదాయ శుభ్రత కార్యక్రమం నిర్వహించండి. బహిరంగ ప్రదేశాల్లో నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి శుభ్రం చేయిస్తున్నాము. తెలియజేస్తున్నాము. స్థానిక అధికారులకు నీటి నిల్వ సమస్యల గురించి మీరు (సూర్య రిపోర్టర్ )తెలియజేయండి. సూర్య రిపోర్టర్:పచ్చదనం పరిశుభ్రత గురించి చెప్పండి ? డాక్టర్ శివకాంత్ : మొక్కల చుట్టూ జాగ్రత్త ఇంట్లో లేదా తోటలో ఉన్న మొక్కల కుండీలలో నీరు నిల్వ ఉండకుండా చూడండి. ట్రేలలో నీటిని ఖాళీ చేయాలి. లేదా చేయించండి.

## యువత గంజాయి,పొగాకు వంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా వారికి అవగాహన కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ



**గద్వాల మేజర్ న్యూస్:** ఐడిఓసి లోని తమ ఛాంబర్ లో మాదక ద్రవ్యాల నిర్మూలనకు నార్కోటెక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో సంబంధిత అధికారులతో మాట్లాడారు. జిల్లాలో నిషేధించబడిన మత్తు పదార్థాల సరఫరా లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థి జీవిత ఆరంభంలోనే పొగాకు, సిగరెట్,మత్తు పదార్థాల వలన బానిసత్వం కలుగకుండా, అవగాహనతో పాటు చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థుల ప్రవర్తన,మనోవృత్తి పై విద్యాశాఖ, తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనిస్తూ, వారు చెడు అలవాట్ల వైపు మళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మత్తుపదార్థాలను వినియోగిస్తున్న కొంతమంది యువకులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ కూడా నిర్వహించామని డీఎస్పీ తెలిపారు. మాదక ద్రవ్యాలపై అవగాహన పెంపొందించేందుకు పోలీసు, ఎక్సైజ్ శాఖలు విద్యాశాఖతో కలిసి కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి మొగలయ్య,డీ.డబ్ల్యు.సునంద , ఎఫ్.ఆర్.ఓ పర్వేజ్ అహ్మద్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు

### - ఏఎంసీ చైర్మన్ హరలింగం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని మండల మార్కెట్ కమిటీ చైర్మన్ అరలింగం పేర్కొన్నారు.మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్యతో కలిసి పాల్గొని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పూజా కార్యక్రమాలు నిర్వహించి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అర్హులైన వారికి ఇల్లు కట్టేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతికొప్పుల ఆశన్న,నరేందర్,భీమయ్య,మహేష్, కుమార్, కృష్ణయ్య, యాదయ్య, అంజి, వెంకటయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేందర్,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## టి యు సి ఐ జిల్లా ప్రథమ మహాసభలు విజయవంతం చేయండి. -బి నరసింహ జిల్లా ప్రధాన కార్యదర్శి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా టియుసిఐ జిల్లా మహాసభలు జూన్ 15 ,16 తేదీలలో నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే ప్రథమ మహాసభలు నిర్వహించడం జరుగుతుంది ఈ మహాసభలకు గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, ఆటో, రైస్ మిల్, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం రైస్ మిల్ వర్కర్స్, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు దామరగిద్ద మండలంలోని కానుకుర్తి ఇట్లా పూర్, గ్రామాల్లో కరపత్రల ద్వారా ప్రచారం నిర్వహించడం జరిగింది కార్మికులను ఉద్దేశించి టి యు సి ఐ జిల్లా కార్యదర్శి బి. నరసింహ మాట్లాడుతూకార్మికులను కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలనీ కార్మికులకు కనీస వేతనం ఇరవై ఆరు వేలు ఇవ్వాలనీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలనీ డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా అమ్మడం జరుగుతున్నది కార్మిక హక్కులను కాలరాయడం జరుగుతున్నది అన్నారు. కార్మిక హక్కులు మనవి మనకు దక్కాలంటే నిత్య పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు రామకృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు తాయప్ప, గ్రామపంచాయతీ కార్మికులు, రఫీ, శ్రీను, శానప్ప, బాబు, వెంకటప్ప,రాజు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సులను పకడ్బందీగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్




**గద్వాల మేజర్ న్యూస్:** జూన్ 3 నుండి 20 వరకు జరిగే భూ భారతి సదస్సులను పకడ్బందీగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో భూ భారతి రెవెన్యూ సదస్సుల పై తహశీల్దార్లు, డి.టి లు,ఆర్.ఐ.లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ధరణి స్థానంలో భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు.కొత్త చట్టం ద్వారా రిజిస్ట్రేషన్,ముటేషన్, నిషేధిత భూములు,ఆర్ ఓ ఆర్ మార్పులు- చేర్పులు, వారసత్వ భూములు,సాదా బైనామాలు, ఓ.ఆర్.సి వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లాలో ఇటిక్యాల మండలంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టుగా విజయవంతంగా నిర్వహించి, దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. జూన్ 3 నుండి 20 వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భూ భారతి కార్యక్రమంలో పాల్గొనే అధికారులందరికి చట్టాలు, నిబంధనలు,షెడ్యూల్ విషయాలలో పూర్తి అవగాహన ఉండాలన్నారు.రెవెన్యూ సదస్సుల నిర్వహణకు తహసీల్దార్లు గ్రామాల వారిగా షెడ్యూల్ రూపొందించి పంపాలని ఆదేశించారు.జూన్ 3 నుంచి జరిగే రెవెన్యూ సదస్సుకు మండలం నుండి రెండు బృందాలు ఏర్పాటు చేసుకొని రోజుకో ఒక గ్రామాన్ని సందర్శించి,ఉదయం నుండి సాయంత్రం వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.గ్రామంలోనే ఉండి ప్రజల భూ సంబంధిత సమస్యలు,ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అసైన్డ్ భూములు ఉన్నచో,వాటిని గుర్తించి తక్షణమే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని,వాటిని సి.సి.ఎల్.ఏ కు పంపిస్తామని తెలిపారు. జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించి,ఆగస్టు 14కు ముందుగా అన్ని దరఖాస్తులు పరిష్కరించబడాలని సూచించారు.గ్రామంలో సదస్సు జరగబోయే తేదీని ఒక రోజు ముందు ప్రజలకు తెలియజేయాలని,దరఖాస్తు పత్రాలు కూడా ఒక రోజు ముందుగానే పంపిణీ చేయాలని సూచించారు.ప్రతి రోజు సదస్సు పూర్తయ్యాక,వచ్చిన దరఖాస్తులను డేటాఎంట్రీ ఆపరేటర్ ద్వారా డిజిటల్ రూపంలో నమోదు చేయాలని సూచించారు.ప్రతి రోజు సదస్సు పూర్తయిన అనంతరం, బృందాలు జరిపిన వివరాలు మరియు స్పందనలపై పూర్తి నివేదిక జిల్లా కేంద్రానికి అందించాల్సి ఉంటుందని తెలిపాటు.భూ భారతి చట్టంతో తహసీల్దార్ స్థాయి నుంచే అప్పీల్‌కి అవకాశం ఉండటం వల్ల భూ సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమ భూ సమస్యలకు పరిష్కారం పొందాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పలువురి అనుమానాలు,సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి నారాయణ,ఆర్డీఓ శ్రీనివాసరావు,తాసీల్దార్లు,డిటిలు, ఆర్.ఐ.లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరుకునేల ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య బోధించాలి

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఉర్దూ మీడియం బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ప్రత్యేక అతిథిగా హాజరై అధ్యాపకులకు విద్యా బోధనలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పాఠశాల స్థాయినుండే విద్యార్థులలో శాస్త్రీయ అవగాహనను పెంపొందిస్తూ శాస్త్రవేత్తలుగా వారు నూతన ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించాలని సూచించారు.శాస్త్రవేత్తల బాల్యం వారి విద్యాభ్యాసం జీవన పోరాటం, నూతన ప్రయోగాల రూపకల్పన వైపుగా దారితీసిన పరిణామాలను పిల్లలకు వివరించాలన్నారు. విజ్ఞాన శాస్త్ర అధ్యయనం కోసం మనం విదేశాలకు వెళ్ళడం కాదు మన దేశానికి విదేశీయులు బారులు తీరే స్థాయికి మనం ఎదగాలని అది కేవలం నేటి ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని శ్రీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. ప్రాచీన కాలంలో విద్య వైద్య వైజ్ఞానిక ఖగోళాది మున్నగు శాస్త్రాలలో భారతీయుల సామర్థ్యాన్ని గూర్చి పలు ఉదాహరణలను ఉటంకిస్తూ ఆయన తెలిపారు.ఈ మధ్య జరిగిన యుద్ధంలో మన శాస్త్రవేత్తలు తయారు చేసిన క్షిపణులను ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ గారు గుర్తు చేశారు.భావి తర%శీ% సంస్కారవంతమైన స్ఫూర్తి వంతమైన జీవన విధానాన్ని అలవచుకునేలా తయారు చేసే శక్తి సామర్థ్యాలు ఒక్క ఉపాధ్యాయుని పైనే ఉన్నాయని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కోర్స్ డైరెక్టర్ శ్రీమతి మంజులత,జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీనివాసులు ఎఎంఒ మహానంది ఎస్పీ గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, సెంటర్ ఇంచార్జి, మంజులత డి ఆర్ పి లు శ్రీనివాసులు, సుదర్శన్ రావు మల్లేష్ కుమార్, సాయి చందర్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హై రిస్క్ గర్భవతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె వి స్వరాజ్యలక్ష్మి



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** హైరిస్క్ గర్భవతులను సురక్షిత మాతృత్వం పొందే వరకు వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె వి స్వరాజ్యలక్ష్మి సూచించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశ నోడల్ పర్సన్స్‌కు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భవతికి కచ్చితంగా వైద్యాధికారి సూచన మేరకు 12 వారాల తర్వాత ప్రసవ ప్రణాళికను తయారుచేసి అమలుపరచాలని ఆశ నోడల్ పర్సన్స్‌కు సూచించారు. ముఖ్యంగా గర్భవతులలో రక్తహీనతను అరికట్టడంలో కుటుంబ సభ్యుల సహకారం తీసుకోవాలని ,గర్భవతులు ప్రతిరోజు ఐరన్ ఐరన్ ఫోలిక్ మరియు కాల్షియం మాత్రలు కచ్చితంగా వేసుకునే విధంగా గర్భవతికి మరియు ముఖ్యంగా భర్తకు, ఇతర కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించాలని తెలియజేశారు. గర్భవతులలో రక్తహీనతను అరికట్టడం వల్ల ముందస్తు ప్రసవాలు, గర్భ స్రావాలను, తక్కువ బరువుతో శిశు జననాలను అరికట్టగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాకరణ అధికారి డాక్టర్ రవికుమార్, ఎం.హెచ్.ఎన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మణ్, డిపిఓ రేనయ్య, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ శివ కుమార్, ఏపీఓ కోట్ర నిరంజన్, ఆశ నోడల్ పర్సన్స్ పాల్గొన్నారు.

## నేడు టిజేఎఫ్ రజతోత్సవ సంబరాలకు తరలిరండి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకపాత్ర పోషించిన టీజేఎఫ్ 25 వసంతాల సంబరాలు జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 జాతీయ కార్యవర్గ సభ్యులు వారధి నవీన్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కలాల్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దశాబ్దాల పాటు దగా పడ్డ తెలంగాణ ప్రజల విముక్తి కోసం మలిదశ ఉద్యమంలో టిజెఫ్ రాష్ట్ర అధ్యక్షులు , తెలంగాణ ప్రెస్ అకాడమీ తొలి చైర్మన్ అల్లం నారాయణ సార్ నేతృత్వంలో జర్నలిస్టులను చైతన్య పరచడంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం కీలక పాత్ర పోషించిందన్నారు. గత 25 సంవత్సరాల క్రితం టీజేఎఫ్ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఏర్పడి తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర తెలియజేస్తూ రెండు దఫాల్లో గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాలు చేసిన ఏకైక జర్నలిస్టు యూనియన్ టీజేఎఫ్ అని పేర్కొన్నారూ. తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం టి యు డబ్ల్యు జే 143 గా ఏర్పాటు అయ్యిందన్నారు తెలంగాణ రాష్ట్రం సాధించిన టీజేఎఫ్ 25వ వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నేడు హైదరాబాద్ మహానగరం జలవిహార్ లో నిర్వహించ తలపెట్టిన రథోత్సవ వేడుకలకు జిల్లా నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా జర్నలిస్టులను కోరారు. ఈ సమావేశంలో ఆ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడిగే అనంతరామ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు అవుటి రాజశేఖర్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష లు విష్ణు వర్ధన్ రెడ్డి, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ సర్గం, జిల్లా కార్యదర్శి రహీం, సభ్యులు శ్రీనివాస్, అంబదాస్, వెంకట్రాములు, మధు, రాము, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల పాకపై చిరుత దాడి
## - రెండు పశువులను హతమార్చిన చిరుత
## - భయాందోళనలో రైతులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన చాకలి వేణు గురువారం రాత్రి,రోజు మాదిరిగానే తన వ్యవసాయ క్షేత్రంలో గల పశువుల పాకలో తన పశువులను కట్టేసి ఇంటికి వచ్చాడు.తెల్లవారుజామున పశువుల పాక దగ్గరికి వెళ్లి చూడగా రెండు లేగ దూడలు సుమారు ఒక్కొక్కటి రూ.20వేల విలువ కలిగిన దూడలు చిరుత దాడిలో మరణించినట్లు గుర్తించి స్థానిక అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ వెంకటేష్,బీట్ ఆఫీసర్ రమేష్ లు ఘటన స్థలానికి చేరుకుని పశువులను చంపిన విధానం,అక్కడ ఏర్పడిన అడుగుల ఆనవాళ్లను పరిశీలించి చిరుతగా నిర్ధారించారు.ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కమాలుద్దీన్ ను వివరణ కోరగా,పశువులను చంపింది చిరుతేనని,రైతుకు నష్టపరిహారంగా,పశువైద్యుల నిర్ధారణ మేరకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందే విధంగా చూస్తామన్నారు.ఎన్మనగండ్ల గ్రామ రైతులు గత కొన్ని నెలలుగా గ్రామ వ్యవసాయ పరిసర ప్రాంతాలలో చిరుత సంచరిస్తుందని,ఎప్పుడు ఏం జరుగుతుందో అని భయంగా ఉందని,ప్రభుత్వ అటవీశాఖ అధికారులు చిరుతను పట్టుకుని ఇక్కడి నుంచి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన గుడికాడి రాములు అనారోగ్యంతో బాధపడుతూ గురువారం సాయంత్రం మృతి చెందగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అడ్డాకుల మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ. 5000 ఆర్థిక సాయం పంపించారు. కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ జి. శ్రీనివాస్ రెడ్డి, పరశురాములు, ప్రేమ్ కుమార్ ప్రశాంత్ రెడ్డి, శుక్రవారం మృతినికి నివాళి అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్దారం గ్రామానికి చెందిన కొంకలి సవరమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఎస్ శ్రావణ్ కుమార్ పరామర్శించి మానవతార్థంతో 2000 రూపాయలు ఆర్థిక సాయం కింద అందజేశారు ఈ కార్యక్రమంలో ఏశమోని శేఖర్ బొగ్గు కురుమయ్య విజయ్ గౌడ్ ఏర్పుల శీను కొంకలి వెంకటస్వామి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయించవద్దు
## వ్యవసాయ అధికారి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** నకిలీ విత్తనాలు రైతులకు అమ్మవద్దని మండల వ్యవసాయ అధికారి కరుణశ్రీ ఎస్ఐ నరేష్ కుమార్ లు హెచ్చరించారు శుక్రవారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్స్ అందరూ లైసెన్స్ కలిగి ఉండాలని విత్తనాలు రిజిస్టర్ మెయింటెనెన్స్ చేయాలని తెలిపారు ధరల పట్టికను ప్రదర్శించాలని రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని తెలిపారు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రసీదులు కచ్చితంగా ఇవ్వాలని చెప్పారు ఈ తనిఖీలు ట్రైనింగ్ ఎస్ఐ నరేష్ తదితరులు ఉన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కొ త్లాబాద్ మెడికల్ ఆఫీసర్ అబ్దుల్ సమీ అన్నారు, శుక్రవారం డ్రై డే సందర్భంగా గ్రామంలో పరిశీలించి పరిసరాలను ప్రసిద్ధిగా ఉంచుకోవాలని వారు కోరారు. నీరు నిల్వ ఉండడం వలన మలేరియా. చికెన్ గున్యా .బోధకాలు. వంటి వాటికి గురి అవుతారని వారు తెలిపారు. కావున గ్రామ ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శివ తేజ. సంగీత .సాధన. జయమ్మ. పూలమ్మ .సువార్త. బీరయ్య .తదితరులు పాల్గొన్నారు.

## మినీ వాటర్ ట్యాంక్ ప్రారంభం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో రూ. 1లక్ష మున్సిపల్ నిధులతో నిర్మించిన మినీ వాటర్ ట్యాంకను మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత శుక్రవారం ప్రారంభించారు. మినీ వాటర్ ట్యాంక్ ను ప్రారంభించిన అనంతరం వార్డులో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రమేష్, నాయకులు కోనేటి నరసింహులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి



**చారకొండ: మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై గేదె మృతి చెందిన సంఘటన శుక్రవారం చారకొండ మండలం శేరిఅప్పారెడ్డిపల్లిలో చోటు చేసుకొంది. శేరిఅప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు గోలి జోగిరెడ్డి అదే గ్రామానికి చెందిన ఒరైతు పొలంలో మేత మేపడానికి తన గేదెను తీసుకెళ్లాడు, ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షానికి పొలంలో పచ్చిగడ్డి పెరగడంతో గేదె మేత మేసుకొంటు వెళ్లి ట్రాన్స్ఫార్మర్ వద్ద నున్న ఎర్త్ వైరుకు తగలడంతో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ రూ.30 వేలు ఉంటుందని రైతు తెలిపారు. విషయం తెలుసుకున్న పశువైద్య, పశుసంపద అధికారి షేక్ మదర్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు
## మండల వ్యవసాయ శాఖ అధికారి తనుజరాజ్



**చారకొండ :మేజర్ న్యూస్ :** మండలంలో ఫర్టిలైజర్ డీలర్లు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ శాఖ అధికారి తనుజరాజ్, ఎస్ఐ శ%శీ%షోద్దీన్ హెచ్చరించారు. శు క్రవారం మండల కేంద్రంలో వివిధ ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి తనుజరాజ్ తో కలిసి ఎస్ఐ శ%శీ%షోద్దీన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానకాలం ప్రారంభం కావడంతో రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు వారికి రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు. దుకాణాల్లో ఉన్న విత్తనాలు, ఎరువులు స్టాక్ రిజిస్టర్ లోని నోటీస్ బోర్డులో నమోదు చేయాలని అన్నారు. గ్రామాల్లో ఎవరన్నా నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. వారి వెంట ఫర్టిలైజర్ డీలర్లఉన్నారు.

## రైతుల పక్షపాతి ప్రధాని నరేంద్ర మోడీ



**మక్తల్ మేజర్ న్యూస్ :** రైతుల పక్షపాతి ప్రధాని నరేంద్ర మోడీ అని మక్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కర్ని స్వామి, ఎంపిటిసి బలరాం రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ అన్నదాతలు పండించిన 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచుతూ తీసుకున్న నిర్ణయం శుభపరిణామని హర్షం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారం చేపట్టిన నాటినుండి ప్రభుత్వం రైతులు ఉపయోగించే ఎరువుల సబ్సిడీని కొనసాగిస్తూ, అర్హత గల ప్రతి రైతుకు కిసాన్ సమ్మాన్ నిధిని రెగ్యులర్ గా రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతూ రైతు పక్షపాతిగా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాగనూరు మండలం మాజీ అధ్యక్షులు జయానంద్ రెడ్డి, ప్రస్తుత ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, మక్తల్ మండల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనకరాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాకిటి మల్లేష్, ప్రధాన కార్యదర్శి దండు రాఘవేంద్ర, భారత కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు కావలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తలంకేరిలో ఆంజనేయ స్వామి మూర్తి ప్రతిష్టపనకు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ను ఆహ్వానించిన గ్రామస్తులు

**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని తలంకేరి గ్రామంలో మూడురోజుల పాటు నిర్వహించే ఆంజనేయ స్వామి, శివలింగం, నంది, మరియు నవగ్రహ విగ్రహాల ప్రతిష్టపన సందర్భంగా చివరి రోజు ప్రతిష్టపనకు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణ మరియు రాష్ట్ర సీనియర్ నాయకులు నాగురావు నామాజీ, జిల్లా అధ్యక్షులు కొండా సత్యాయాదవ్ గార్లను గ్రామస్తులు ఆహ్వానించి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమం లో నియోజకవర్గం ముఖ్య నాయకులుకర్ని స్వామి, బలరాం రెడ్డి, జయానంద్ రెడ్డి, ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, ప్రధానకార్యదర్శులు డి రాఘవేంద్ర, మాజీ సర్పంచ్ తిమ్మప్ప, తలంకేరి గ్రామస్తులు తాయప్ప, నర్సింలు, తిమ్మప్ప,, లక్ష్మణ్, ఆంజప్ప, రాజు, రవి, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి హాజరైన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అమోఘ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు జరిగిన పూజలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వాహకులు బాలకృష్ణ, నవీన్ కుమార్, శ్రీధర్, బలరాం, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, సుదర్శన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, శివరాజ్, నర్సింహనాయుడు, వై.సంతోష్, జేవీ.రావు, నాగురావు, నందుకుమార్, ఎం.సంతోష్, అశోక్, చామకూర నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు,ఎరువులు షాపుల తనిఖీ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలోని పలు విత్తనాలు మరియు ఎరువుల విక్రయ దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఇట్టి తనిఖీలలో భాగంగా స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, ఇన్వాయిస్‌లు మరియు విత్తనాల సోర్స్ సర్టిఫికెట్లు పరిశీలిలన చేశారు.వానాకాలం సీజన్ ప్రారంభంకానున్న నేపథ్యంలో, రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు.ఇట్టి కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మణిచందర్ స్థానిక ఎస్ ఐ పి రాజు ఏ ఎస్ ఐ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంచేందుకు ప్రచార జాత చేపట్టడం అభినందనీయం -ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్




**మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు పిల్లల నమోదును పెంచేందుకు ప్రచార జాత నిర్వహించడం అభినందనీయమని విద్యాశాఖ ఏఎంవో దుంకుడు శ్రీనివాస్ అన్నారు. టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన బడి బాట ప్రచార జాతాను పట్టణంలోని జె.పి.ఎన్.ఈ ఎస్ దగ్గర టి ప్రీస్ పాఠశాల ఎదురుగా టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎన్ కిష్టయ్య తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి, ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన ఏఐ విద్యను పిల్లలకు అందించండి అంటూ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్, డీఈవో ఆధ్వర్యంలో అన్ని శాఖల సహకార సమన్వయంతో బడిబాట కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ బడుల్లో పిల్లల ను చేర్చుటకు రెండు అత్యంత ముఖ్యమైనవని, ఉపాధ్యాయులందరూ నమోదు కోసం కృషి చేయాలని కోరారు. టీఎస్ యుటిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ, బలో పేతం టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రచార జాత కొనసాగుతుందని, జిల్లాలో మూడు జాతాలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కే రవికుమార్, జిల్లా నాయకులు వి భాస్కర్, హేమంత్ కుమార్, అజయ్, జయంతి, శంకర్ నాయక్, చిన్నయ్య, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు, ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జూరాలకు ఎగువ నుంచి వరద ౹ప్రాజెక్టుకు ఇన్ఫ్లో 60 వేల క్యూసెక్కులు - దిగువకు 38,824 క్యూసెక్కులు



**అమరచింత, మేజర్ న్యూస్:** జూరాల ప్రాజెక్టుకు ఎగువన ఉన్న కర్ణాటక, మహారాష్ట్రలలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టుకు గత మూడు రోజులుగా వరద నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమై దిగువకు గేట్లను తెరిచి వరద నీరును విడుదల చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల వరకు జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి 60 వేల క్యూసెక్కుల నీరు జూరాల ప్రాజెక్టుకు వచ్చి చేరింది. దీంతో జూరాల ప్రాజెక్టు అధికారులు 7 గేట్లను ఎత్తివేసి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వర్షాకాలానికి ముందే జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద నీరు వచ్చి చేరడంతో కృష్ణమ్మ పరవళ్ళ తొక్కుతోంది. ప్రాజెక్టుల్లో నీటి నిలువ సామర్థ్యం 7.627 టీఎంసీల కాగా ప్రస్తుతం 3.920 పీఎంసిల నీరు నిల్వ ఉంది. ఇన్ఫ్లో 60 వేల క్యూసెక్కులు , అవుట్ ఫ్లో 38,824 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు.

## ఘనంగా భవానీ, సేవాలాల్ విగ్రహా ప్రతీష్టపన : నాగురావు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం ఊట కుంట తాండలో శుక్రవారం తుల్జా భవానీ ,సంత్ సేవాళాల్ విగ్రహా ప్రతిష్ట ఘనంగా జరిగింది. మూడు రోజుల పాటు వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించి ఈ రోజు వేదమంత్రాలు శాస్త్రీయంగా ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ అమ్మవారికి,సీవాలాల్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవానీ మాత సివాలాల్ ఆశీర్వాదాలు అందరికీ ఉండాలనీ కోరారు. ఈ ఉత్సవాల్లో బిజెపి రాష్ట్ర నాయకులు కెంచే శ్రీనివాసులు,మాజీ ఎంపిటిసి నర్సింహులు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# డి ఎం పిచ్చి తుగ్లక్ పాలన విడిచిపెట్టాలి

### - పల్లె వెలుగులను సూపర్ లెగ్జారి రూపంలో ధోపిడెంటి ? : రఘువీర్ యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో పరిసర పల్లెలకు 'పల్లె వెలుగు బస్సుల ను వెంటనే పునరుద్ధరించండి లేదంటే బీజేపీ ఉద్యమిస్తోంది అని రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డిమాండ్ చేశారు. గత నెల రోజులుగా బడులకు సెలవులు అనే పేరుట నారాయణపేట డిపో మేనేజర్ నారాయణపేట నుండి రెగ్యులర్గా చుట్టూరా ఉన్న గ్రామాలు కంసాన్ పల్లి అందిపురం మడిపల్లి అప్పిరెడ్డిపల్లి నిడుగుర్తి బిజ్వార్ బోయిన్పల్లి భూమిక తదితర పల్లెలకు నడుస్తున్న బస్సులను రద్దుచేసి వ్యాపారం పేరిట వాటిని హైదరాబాద్కు ఎక్స్ప్రెస్ గా మార్చి రాష్ట్ర రవాణా శాఖ నుండి అవార్డులు రివార్డులు పొందాలనుకుంటున్న నారాయణపేట డిపో మేనేజర్ లావణ్య చర్యలు అలనాటి పిచ్చి తుగ్లక్ పాలన మరిపిస్తున్నాయి. పల్లె వెలుగు బస్సులు పై పల్లెలకు బందు చేసినప్పటి నుండి ఆయా పల్లె నుండి నారాయణపేటకు రాకపోకలు కొనసాగిస్తున్న మగ ప్రయాణికులతో పాటు మహిళలు విద్యార్థులు పలు రకాల ఇబ్బందుల పాలవుతున్నారు. ఆటల పోటీలకు కోచింగ్ లకు సమ్మర్ క్యాంపులకు రావాలనుకుంటున్న విద్యార్థులు బస్సు సౌకర్యాలు లేక ఆటోలు పట్టుకొని వస్తున్న వైనలు డిపో మేనేజర్ కంటికి కనబడడం లేదా అని ప్రశ్నించారు. అంతేకాకుండా కొండినాలకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్టు ఆమె చర్యలు ఉన్న రెండు డీలక్స్ బస్సులలో ఒక డీలక్స్ బస్సు రద్దు చేయబడింది నారాయణపేట డిపో రాష్ట్ర రవాణా శాఖ కనిపించడం లేదా పక్షపాత దృష్టితో చూస్తున్నారనే అనుమానం కలుగుతుంది. అటు వనపర్తి కి కొల్లాపూర్ కు నాగర్ కర్నూల్ జడ్చర్లకు షాద్నగర్ కానీ లేని కండిషన్లు నారాయణపేట కే ఎందుకు ఉన్నాయి. అక్కడ ఉన్న స్పెషల్ బస్సులు సూపర్ లగ్జరీ బస్సులు సూపర్ లగ్జరీ బస్సులు ఆ సంఖ్యలో నారాయణపేటకు ఎందుకు లేవు అన్నారు. ఈ కారణము ఆర్టిసి డివిజన్ మేనేజ్మెంట్ ఆ రాష్ట్ర మేనేజ్మెంట్ ఆ డిపో మేనేజర్ చేతకానితనమా అర్థం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు వారు నారాయణపేట డిపో మేనేజర్ గా ఛార్జ్ తీసుకున్నప్పటి నుండి నారాయణపేట ప్రజల తరఫున నారాయణపేట ప్రయాణ ప్రదర్శన తిరుపతి మంత్రాలయం యాదగిరిగుట్ట తదితర పుణ్యక్షేత్రాలకు బస్సులు ఏర్పాటు చేయమని , పలుసార్లు వినతులు ఇచ్చినప్పటికీ చెవిలో పెట్టడం లేదు. లేదా చేతకాదా మాకు తెలియడం లేదు. అవసరమైతే స్థానిక ప్రజా ప్రతినిధులు అయిన ఎమ్మెల్యే ఎంపీల సహకారంతో ప్రయత్నించాల్సిన డిపో మేనేజర్ అలాంటి ప్రయత్నాలు ఏమి చేయకుండా తన ఇష్టరీతిన బస్ సర్వీస్ టైమింగ్ మారుస్తూ ప్రయాణికులకు ఇబ్బందుల పాలు చేస్తున్నారు సూపర్ లగ్జరీ లను డీలక్సను పెంచి మగ ప్రయాణికుల కు అవకాశాలు పెంచాలని డిమాండ్ చేస్తుండగా పల్లెల్లో ఉన్న ఉండాల్సిన బస్సులను కూడా గత నెల రెండు నెలలుగా బంద్ చేసి ఇబ్బందుల పాలు చేయడం ఎంత మాత్రం సరికాదు. ఇప్పటికైనా వాస్తవ పరిస్థితుల అంచనా వేసుకొని రద్దు చేసిన పల్లె వెలుగు బస్సులను పునరుద్ధరించి హైదరాబాద్కు డీలక్స్ సూపర్ లగ్జరీ పెంచాల్సిందిగా డిమాండ్ చేస్తు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

## గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి . శ్రీనివాస రావు




**గద్వాల మేజర్ న్యూస్:** నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే డయల్ - 100 కాల్స్ కు వెంటనే స్పందించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్ గద్వాల్ రూరల్ ఎస్సై కి సూచించారు. గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను, స్టేషన్ పరిసరాలను మరియు పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేశారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు. రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, బీట్ డ్యూటీ బుక్స్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా పోలీస్ యంత్రాంగం తగిన ఏర్పాట్లతో అప్రమత్తంగా ఉండాలని, కర్ణాటక నుండీ కృష్ణ నదికి వరద వస్తున్నందున నది తీర గ్రామ ప్రజలను నదిలోకి వెళ్లకుండా అప్రమత్తం చెయ్యాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని అన్నారు, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని , సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలలో పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పై , మూడ నమ్మకాలు, బాల్య వివాహాల పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ విత్తుతో రైతన్నలు భద్రం

### - కంపెనీల ప్రకటనలతో రైతులు మోసపోవద్దు
### - రసీదులు ఖచ్చితంగా తీసుకోని భద్రపరుచుకోవాలి
### - మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మరికొద్ది రోజుల్లో ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభంకానునడంతో రైతన్నలు ముందుగానే పంట పొలాలను దుక్కి దున్ని సాగుకు సిద్ధం చేసుకొంటున్నారు. సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు విషయంలో రైతులు నకిలీలతో తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ సూచించారు. శుక్రవారం మండలంలోని పత్రిక సమావేశంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనే ముందు తగిన జాగ్రత్తలు తీసుకుంటే నకిలీ విత్తనాలకు చేక్ పెట్టవచ్చన్నారు. రైతులు పలు కంపెనీల ప్రకటనలతో, ఇతరుల మాయమాటలు విని మోసపోవద్దని, ఏమాత్రం ఏమరపాటుగా ఉన్న పంట దిగుబడి, కాలం వృధా అయ్యే ప్రమాదంతో పాటు అన్నదాతలు అప్పుల పాలవడం ఖాయం అన్నారు. కాబట్టి విత్తనాలు కొనే ముందు రైతులు కచ్చితంగా లైసెన్స్ కలిగిన డీలర్ల నుండి తగిన రసీదు ,క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం అలవాటు చేసుకోవాలని అంతేకాకుండా వ్యవసాధికారుల సలహాలు సూచనలు ముందస్తుగా తీసుకొని నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రసీదు, డీలర్ సంతకం, లైసెన్స్ నెంబర్, వాటి తయారీ తేదీలను పరిశీలించి ,రైతు సంతకం తప్పనిసరిగా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ వివరాలు లేని పక్షంలో బిల్లుతో ఎలాంటి ఉపయోగం లేదని రైతులు గమనించాలన్నారు. పంట వేసిన తర్వాత విత్తన ప్యాకెట్లు ,సంచులు, బిల్లులను పారవేయకుండా తమ వద్ద జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. రైతు తీసుకున్న విత్తనాలో కల్తీ అయిన ,ఏమైనా సమస్యలు ఏర్పడిన నష్టపరిహారం పొందుటలో ఆవి సహాయపడతావన్నారు. కాబట్టి విత్తనాలకు సంబంధించిన ఎమైనా సమస్యలపై సందేహాలు, అనుమానాలు ఉన్న ఆయా గ్రామాల్లోని ఏఈఓలను, వ్యవసాయ అధికారులను రైతులు సంప్రదించి పలు సూచనలు సలహాలు తీసుకోవాలని నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి రైతన్నలు అధిక దిగుబడి సాధించాలని వ్యవసాయ అధికారి కోరారు. ఎవరైనా వ్యక్తులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వ్యవసాయ అధికారులకు పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని , అలాంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.

## ఈదులబాయి తండా, కాటోనిగడ్డ తండా లో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల పరిధి ఈదులబాయి తండా, కాటోనిగడ్డ తాండ లో ఇందిరమ్మ ఇండ్లకు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి ,మండల మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య శంకుస్థాపన చేశారు. అలాగే వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అరులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు . ఇందిరమ్మ ఇళ్లు 3 దశలలో ఇవ్వనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి , తండా మాజీ సర్పంచ్ భాస్కర్ నాయక్, మండల యువ నాయకులు,నాను నాయక్,పంచాయతీ కార్యదర్శి శ్రావణి , పెద్దలు,మహిళలు,యువకులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను సమర్పించాలి.

### జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధి కల్పించాలని రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, గ్రామంలో ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని ఎంపిడీఓ లను ఆదేశించారు. మండలం వారీగా ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను సమర్పించాలని అన్నారు. మొదటగా రూ.50,000 నుంచి రూ.1 లక్ష లోపు యూనిట్లకు జూన్ 2 రోజున ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. యూనిట్ ఖర్చు మార్చాలనుకునే లబ్ధిదారులు, దరఖాస్తులో చూపిన ఖర్చు కంటే తక్కువగా మాత్రమే మార్పులు చేసుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు.యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పోందాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేసి,పరిశీలించిన జాబితాను వెంటనే జిల్లా స్థాయికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మండలాలు,మున్సిపాలిటీల వారీగా ఇందిరమ్మ ఇళ్ల అర్హులైన లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు.అర్హుల వివరాల జాబితాను వెంటనేఅందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు, డిపిఓ నాగేంద్రం,ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు, ఎల్డీయం శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా పెంచిన మద్దతు దర

- కేంద్రంలోని మోడీ ప్రభుత్వ సంచలన నిర్ణయంతో రైతులకు లబ్ది
- బీజేపీ మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో రైతులకు అత్యధిక లబ్ధి చేకూరుతుందని బీజేపీ మండల అధ్యక్షురాలు కేతావత్ జ్యోతి తెలిపారు సంక్షేమ అభివృద్ధి కోరుతూ క్రమానుగతంగా ప్రతి సంవత్సరం మద్దతు ధరను పెంచుతూ రైతులకు అండగా నిలబడం అందరికి గర్వకారణం అదేవిధంగా 2025- 2026 సంవత్సరం కూడా ఖరీఫ్,రబ్బీ పంటలకు మద్దతు ధర పెంచుతు 2,70,000 లక్షల కోట్లు కేటాయిస్తూ అదేవిధంగా క్రాఫ్ లోన్ పై వడ్డీ రాయితీ ప్రకటించడం చాలా సంతోషం ఈ సందర్భంగా అచ్చంపేట మండల కేంద్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన బీజేపీ నాయకులు రైతులు కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి, అచ్చంపేట సోషల్ మీడియా కన్వీనర్ గోవిందు అనిల్ కుమార్ ,శంకర్ నాయక్ ,తిరుపతయ్య, సీతారాం నాయక్ , భరత్ నాయక్ ,కొంగర రమేష్ , కార్యకర్తలు తది తరులు పాల్గొనడం జరిగింది.

# నల్లమలలో ముగిసిన జర్నలిస్ట్ ల శిక్షణ తరగతులు

- జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించకపోతే ప్రజల్లో గౌరవం తగ్గుతుంది
- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి
- జర్నలిస్టులు సమాజానికి నిజమైన సమాచారం అందించేందుకు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ ,అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని అటవీ శాఖ వనమాలిక ఆవరణంలో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా పాత్రికేయులకు వివిధ అంశాలపై అవగాహన శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నైతిక నియమాలు, మీడియా- చట్టాలు అనే అంశంపై మాట్లాడుతూ మీడియా అకాడమీ నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు పాత్రికేయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ఈ శిక్షణలో పాత్రికేయులు దాదాపుగా నూటికి 90 శాతం మంది ఉన్నత విద్యాభ్యాసం చేసిన వారు ఉండడం సంతోషకరమన్నారు. త్వరలోనే పాత్రికేయులకు హైదరాబాద్ పట్టణంలో మీడియా అకాడమీ ద్వారా కంప్యూటర్ శిక్షణ వారం రోజులపాటు నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నామని అది కంప్యూటర్ పై అవగాహన లేని వారందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు పత్రికలు మొన్నటి వరకు స్వాతంత్రం కోసం పనిచేశాయని నేడు స్వతంత్ర దేశంలో పత్రికలు పెట్టుబడిదారీ విధానం అమలుపరుస్తూన్నాయని, జర్నలిస్టుల సంక్షేమం కోసం 1952లో మీడియా చట్టం వచ్చిందని వర్కింగ్ జర్నలిస్టులో హక్కుల కోసం ఫ్రెండ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 1995లో తీసుకొచ్చిందని, ఐదు రకాల వేతన చట్టాలు వచ్చిన అమలు విషయంలో జాప్యాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సిఫారసు చేసిన అంశాలను క్రోడీకరిస్తూ కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు చేయాలని ప్రెస్ కౌన్సిల్ సిఫారసు చేసిన కేంద్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా కాలయాపన చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాత కార్మిక చట్టాలకు కాలం చెల్లిందని, కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను రద్దు చేస్తే అందులో వర్కింగ్ జర్నలిస్ట్ యాక్ట్ కూడా ఉందని గుర్తు చేశారు జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించడం లేదని విమర్శలు ఈమధ్య బాగా పెరిగాయని, అందుకు కారణం మనమేనని మన నైతిక విలువలు కాపాడుకోవడంతోపాటు పారదర్శకతతో కూడిన వార్తలను పరిచరించినప్పుడు ప్రజల్లో మనపై గౌరవం పెరుగుతుందన్నారు. కావున ప్రతి రిపోర్టరు వార్తల విశ్వసనీయతపై దృష్టి కేంద్రీకరించాలని, కనీస ధర్మం తప్పక పాటించినప్పుడే మరింత గౌరవం పెరుగుతుందన్నారు. నేటి తరం లో ఉన్న పాత్రికేయులు, రాజకీయ నాయకులు, పోలీసుల నుండి విలేకరులపై ఫిర్యాదుల పరంపర కొనసాగుతుందని ఇది చాలా మంచి పద్ధతి కాదన్నారు పాత్రికేయులపై ఎక్కడ చిన్న దాడి జరిగిన సమీపంగా హక్కుల కోసం పోరాటం చేసినప్పుడే మనం అనుకున్న లక్ష్యాలను సాధించుకో గలమని వివరించారు అనంతరం జిల్లా కలెక్టర్ సంతోష్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజానికి నిజమైన సమాచారం అందించేందుకు కృషి చేయాలని పాత్రికేయులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య కీలక వారధిగా పనిచేస్తున్నారని, నిరంతరం సమాజానికి కొత్త విషయాలను తెలియజేస్తూ గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు ఈ శిక్షణ తరగతులు జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను మరింత సమర్థవంతంగా తమ జర్నలిజవృత్తిని ప్రజల అవసరాల కోసం అమలు చేసేందుకు ఉపయోగపడతాయని ఆకాంక్షించారు జర్నలిస్టులు సమాజానికి సమాచారం అందించే ముఖ్యమైన వృత్తిలో ఉన్న వారి బాధ్యతల బలం వాస్తవం, నైతికత, ప్రజల సంక్షేమం వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఒక జర్నలిస్టుగా పని చేయడమనేది కేవలం వార్తలు రాయడం మాత్రమే కాదు అది సమాజాన్ని ప్రభావితం చేయగల శక్తివంతమైన సాధనంగా మారుతుంది. ప్రజలకు నిజమైన సమాచారం ఇవ్వడం ద్వారా వాళ్ల నిర్ణయాలను ప్రభావితం చేస్తారని, జర్నలిస్టుల కు ఇది ఒక పెద్ద బాధ్యత అని వివరించారు. జర్నలిస్టులు సమాజంపై ప్రభావం చూపే పాత్రధారులు కావడంతో, వారి వ్యాసాల ద్వారా సామాజిక మార్పు కూడా తేవచ్చు, వారు రాసే కథనాలు కొన్నిసార్లు ప్రభుత్వ విధానాల్లో మార్పులకు దారితీయవచ్చు, అలాగే, సామాజికంగా తక్కువగానే చూస్తున్న సమస్యలపై ప్రజల దృష్టిని ఆకర్షించి చర్చను ప్రారంభించగలుగుతారని జిల్లా కలెక్టర్ తెలిపినారు. జర్నలిజం కూడా ఒక విలువైన బాధ్యత. జర్నలిస్టులు తమ పనిని నైతిక విలువలతో చేయాలి. అవి నిబద్ధత, నిజాయితీ, ధైర్యం, బాధ్యత ఇవన్నీ కలిసే జర్నలిస్టుల నైతికతను నిర్మించాయి, వారి కథనాలు చదివే ప్రజలు నిజాన్ని తెలుసుకునే అవకాశం కలిగి ఉండాలి. ఒక మంచి జర్నలిస్టు ఎప్పుడూ నిజానికి తోడుగా నిలవాలన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం సమాజానికి నూతన విషయాలను తెలియజేసే కీలక పాత్ర జర్నలిస్టులు పోషిస్తున్నారని అన్నారు. అది ప్రజల పక్షాన నిలిచే ధైర్యవంతుడిగా, సమాజం ముందు సత్యాన్ని నిలబెట్టే పరిశోధనాత్మక వ్యక్తిగా ఉండడమే. ఇవన్నీ కలిసే జర్నలిజాన్ని ఒక పవిత్రమైన వృత్తిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపినారు. ప్రస్తుత తరుణంలో మీడియా స్వరూపం మారిందని అందుకు అనుగుణంగా ప్రస్తుత తరుణంలో జర్నలిస్టులు పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు.జిల్లాలో కొనసాగుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి మీడియా మిత్రులకు జిల్లా కలెక్టర్ వివరించారు ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు, రాజీవ్ యువ వికాసం ద్వారా 41,000 దరఖాస్తులు ఇప్పటివరకు వచ్చినయి, అదేవిధంగా గత సంవత్సరం జిల్లాలో 54 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయగా ఈ సంవత్సరం అందుకు భిన్నంగా 1 లక్ష 18 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇంత పెద్ద మొత్తంలో కొనుగోలు చేసినప్పుడు అక్కడక్కడ ఏర్పాటైన చిన్న చిన్న సమస్యలను సైతం పరిష్కరిస్తూ వరి కొనుగోలు ప్రక్రియను 100% పూర్తి చేస్తున్నామని తెలిపారు పలువురు మీడియా ప్రతినిధులు జిల్లాలో జరుగుతున్న పలు సంఘటనల విషయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా జిల్లా కలెక్టర్ అందుకు సానుకూలంగా స్పందిస్తూ ఆయన ఘటనలకు సంబంధించి తక్షణమే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని జిల్లా కలెక్టర్ పత్రికేయులకు హామీ ఇచ్చారు. పాఠశాలలు కళాశాలలు డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీల ద్వారా గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల అలవాట్లను రూపుమాపేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్న అంశాలను మీడియా ప్రతినిధులకు వివరించారు. మాతృ మరణాలపై కఠినంగా వ్యవహరిస్తున్నామని అందుకు ఉదాహరణగా ఇటీవలే ప్రైవేట్ ఆసుపత్రి పై తీసుకున్న చర్యలపై అంశాలపై కూడా కలెక్టర్ వివరించారు. నాగర్ కర్నూలు జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక భూమిక పోషిస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పోషిస్తున్నారని అందుకు జిల్లా జర్నలిస్టులను కలెక్టర్ అభినందించారు. జిల్లాలోని 20 మండలాలు, 4,నియోజకవర్గాలు, జిల్లాస్థాయిలో 450 మందికి పైగా జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరీ చేశామన్నారు. జర్నలిస్టులకు సంబంధించిన ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ విషయాన్ని జిల్లా యంత్రాంగం పరంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మీడియా సహకారంతో ప్రజలకు సామాజిక భద్రతను కల్పించేందుకు మీడియా సహాయ సహకారాలను తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సామాజిక భద్రతను పరిరక్షించేందుకు మీడియా సహాయ సహకారాలు ఎప్పుడు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో డ్రగ్స్ గంజాయి పై మీడియా వేసిన ప్రశ్నలకు ఎస్పీ కులంకషంగా సమాధానాలు ఇచ్చారు.అందుకు జిల్లాలో చేపట్టిన భద్రతాపరమైన అంశాలను కలెక్టర్ వివరించారు. అదేవిధంగా ఎక్కడైనా డ్రగ్స్ విషయంలో సమాచారం అందించేందుకు ఒక ఫోన్ నెంబర్ ఇస్తామని సమాచారాన్ని గోప్యంగా ఉండేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఎడిటర్ ఉడుముల సుధాకర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ తోట భావనారాయణ, రాష్ట్రస్థాయి నుండి శిక్షణ అందించేందుకు వచ్చిన సీనియర్ పాత్రికేయులు, జిల్లా నుండి శిక్షణ పొందుతున్న సీనియర్, జూనియర్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చాలని జీపు ప్రచారజాత



**అడ్డాకుల,మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులు ఆలోచించి పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్చాలని కోరుతూ శుక్రవారం అడ్డాకుల మండలంలోని కందూరు, రాచాల, పొన్నకల్, మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు జీపు ప్రచార జాత నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ కళాజాత నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్, జయంతి, అజయ్, శ్రీనివాసులు, నాగమద్దిలేటి చిన్నయ్య, రాములు, రామచంద్రయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

**- రాష్ట్ర ఆవిర్భావం రోజున రాజీవ్ వికాసం లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ పంపిణీ**

**- ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ**



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలో జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావదినోత్సవ వేడుకలను నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో జూన్ 2 వ తేదీన బి.కె ప్యాలెస్ ఫంక్షన్ హాల్ మధ్యాహ్నం 3:00లకు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు ప్రొసిడింగ్ నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు నాయకులు, కార్యకర్తలు, పుర ప్రముఖులు అందరు కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

## కల్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ





**గుండుమాల్ మేజర్ న్యూస్ :** గుండుమాల్ మండలానికి మంజూరైన 49 కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను కొడంగల్ నియోజికవర్గ ఇంచార్జ్ ఎనుమల తిరుపతి రెడ్డి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు అనంతరం నూతనంగా మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పరిశీలించారు కార్యక్రమంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చెర్పర్స వర్ల విజయ్ కుమార్, కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీములు,గుండుమాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి,మాజీ ఎంపిపి మధుకర్ రావ్, మాజీ జడ్పీటీసీ ప్రకాష్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు బద్రి బాలప్ప లబ్దిదారులు పాల్గొన్నారు.

## రాజకీయాల కతీతంగా పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా

**-మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్**



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణ అభివృద్ధికి రాజకీయాల కతీతంగా పనిచేస్తానని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం మహబూబ్నగర్ పట్టణంలోని బాలాజీ నగర్‌లో కాలనీ వాసులతో కలిసి సిసి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం కాలనీవాసులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పుట్టిన పెరిగిన తనకు ప్రజల ఇబ్బందులు పరిష్కరించే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. రోడ్లు, డ్రైనేజీల సమస్య తీవ్రంగా ఉందని, సమస్య తీవ్రతను బట్టి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి సహకారంతో మహబూబ్నగర్ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజల ఇబ్బందులను తెలుసుకునేందుకు రోజుకు 18 గంటలు తిరిగిన అనుభవం ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు టీ. రమేష్ బాబు, బాలాజీనగర్ కాలని అధ్యక్షులు సనాతన బాలరాజు, కోశాధికారి సుధీర్ గౌడ్, నాయకులు అశోక్ బాబు, వెంకటయ్య గౌడ్, మెడికల్ హన్మంతు, సుధాకర్ రెడ్డి, రమేష్, సందీప్, వెంకటేష్, సురేష్, మధుసూదన్ గౌడ్, రవి, శంకర్, కురుమూర్తి గౌడ్, రాజగోపాల్ చారి పాల్గొన్నారు.

# జూరాల కుడి కాలువకు నీటిని విడుదల చేసిన గద్వాల ఎమ్మెల్యే

**- కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కుడికాలువ కు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి సాగు నీరు విడుదల చేయడం జరిగినది. ఎమ్మెల్యే మాట్లాడుతూ 18 సంవత్సరాల తర్వాత ఈ సంవత్సరం ముందస్తు వర్షాలు రావడంతో నీటిని తొందరగా విడుదల చేయడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం కూడా ఏరువాక పూర్ణిమ పండుగ అప్పుడు నీటిని విడుదల చేసేవారు అప్పట్లో పెద్దలు ఏరు ముందా నీరు ముందా అని మాటను ఎక్కువగా చెప్పేవారు. కానీ ఈ సంవత్సరం అధికంగా ముందస్తుగా వర్షపాతం నమోదు కావడంతో జూరాల ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా నీళ్లు విడుదల చేయడం వల్ల రైతుల ముఖాల్లో సంతోషం కనిపిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నిరంతరం కృషి చేయడం జరుగుతుంది. గద్వాల నియోజకవర్గం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు పంటలకు సాగునీరు ను అందించడం జరిగింది. రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరిగింది వెంటనే వారి ఖాతాలో డబ్బులను కూడా జమ చేయడం జరిగింది. అదేవిధంగా మరొకసారి రైతులు పంట వేసుకోవడానికి సిద్ధమవుతూ ఆ సందర్భంలోనే ముందస్తుగానే వర్షాలు రావడంతో రైతులకు రెండు పంటలకు సరిపడే చివరి ఆయకట్టు వరకు సాగునీరును అందించడానికి విధంగా నీటిని విడుదల చేయడం జరిగింది. దీని ద్వారా రిజర్వాయర్లు కాలువలకు చెరువులకు కు నీటిని అందించడం జరుగుతుంది. ఏ ప్రభుత్వాలు వచ్చిన రైతుల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుంది. కావున రైతులు ఇబ్బందిలు అపోహాలు చెందవద్దండి అన్ని విధాలుగా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. నారాయణపూర్ డ్యామ్ గరిష్ఠ స్థాయికి చేరుకోనుంది. దీంతో డ్యామ్ గేట్లు ఎత్తి దిగువన జూరాలకు నీటిని విడుదల చేయనున్నారు. గద్వాల జిల్లా రైతాంగం కు లక్ష ఎకరాలు వరకు సాగునీరు రైతులకు పుష్కలంగా అందించడం జరుగుతుంది. రైతులు పంటను పండించుకోవడానికి నీటిని విడుదల చేయడం జరిగింది, కావున రైతులు నీటిని వృథా చేయకుండా క్రమ పద్ధతిలో వాడుకోవాలని సూచించారు.నడిగడ్డలో ప్రతి ఎకరాకు సాగునీరందిస్తామన్నారు. జూరాలకు వస్తున్న వరద నీటిని దృష్టిలో ఉంచుకుని నెట్టెంపాడు ఎత్తిపోతల ద్వారా ర్యాలంపాడు, గూడెందొడ్డి పంపు మోటార్లు ఇప్పటికే ఆన్ చేశామని, రిజర్వాయర్ల ద్వార కాలువలకు సాగు నీరు వదలడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా పార్టీ సీనియర్ గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, భగీరథ వంశీ, ఈశ్వర్, పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగిలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లాలో 2024-25 యాసంగి సీజన్ కు సంబంధించి గత సంవత్సరం యాసంగి కంటే రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం రైతుల నుండి సేకరణ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.గత యాసంగి 2023-24 సీజన్ లో తేదీ 28.5.2024 నాటికి 37480 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 7787 మంది రైతులకు 86.95 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఈ యాసంగి 2024-25 లో 28.5.2025 తేదీ నాటికి జిల్లాలో ఏర్పాటు చేసిన 100 ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ఇప్పటివరకు27086 రైతుల నుండి రికార్డు స్థాయిలో 190558.120 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటివరకు 23553 మంది రైతులకు 389.07 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు.జిల్లాలో ఐ.కె.పి ద్వారా 5720 మెట్రిక్ టన్నులు ,పి. ఏ. సి.ఎస్ ద్వారా124696 మెట్రిక్ టన్నులు ,మెప్మా ద్వారా 4914 మెట్రిక్ టన్నులు ,ఎఫ్ పీ ఓ ద్వారా 1916 మెట్రిక్ టన్నులు , ఏ ఎం సి ద్వారా 1828 మెట్రిక్ టన్నులు ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు.ఇందులో దొడ్డు. రకం 54039 మెట్రిక్ టన్నులు,సన్న రకం 136518 మెట్రిక్ టన్నుల ధాన్యం మొత్తం 190558 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇందుకు గాను జిల్లాలో 43 మిల్లులకు టాగ్ చేసి ధాన్యం రవాణా చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికే ధాన్యం కొనుగోలు తుది దశకు చేరుకున్నట్లు సన్న బియ్యం కు మద్దతు ధర తో పాటు క్వింటాలుకు బోనస్ 500 రూపాయ లు ప్రభుత్వం బోనస్ చెల్లిస్తున్నందున రైతులు ధాన్యం దళారులకు విక్రయించకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయం చేసినట్లు తెలిపారు.సన్న రకం ధాన్యం సాగు కూడా గణనీయంగా పెరగడం గమనార్హం అన్నారు. సన్న రకం ధాన్యం కు బోనస్ కు వెచ్చించడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఓపి ఎమ్మెస్ లో ఎంట్రీ చేసి వేగంగా ధాన్యం చెల్లింపులు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ధాన్యం సేకరణకు 4848066 గన్ని లు పోజిషన్ చేయగా 4763953 గన్నిలు కొనుగోలు కేంద్రాలు వినియోగించి నట్లు తెలిపారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలలో ట్యాబు ఎంట్రీ కూడా 100 శాతం పూర్తి చేసి రైతుల ఖాతాలో పూర్తి డబ్బులు జమ చేయ నున్నట్లు తెలిపారు. జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు పూర్తిచేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. పండించిన ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వము కొనుగోలు చేస్తుందని, అకాల వర్షాలకు రైతులు అధైర్య పడ వద్దని, రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు. తీసుకోవాలని సూచించారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**- మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత**



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రొసీడింగులు అందజేస్తున్నట్లుగా మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో 6మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సతీష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అనంత కిషన్, వార్డు ఆఫీసర్ కృష్ణయ్య, ఏ.ఈ. ఖాజా మైనుద్దీన్, నాయకులు కోనేటి నరసింహులు,రవి, కాలనీవాసులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
గద్వాల జిల్లా :
గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్,
ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల,
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350